
హాస్యవల్లరీగ్రంథమాల.

నవ్వులగని



గ్రంథకర్త

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు

ముఖ్యమైన గ్రంథములు

ఇందు ప్రకటింపబడుచున్న గ్రంథములన్నియు ప్రత్యేక[illegible] [illegible]త్రియసంఘాభ్యుదయమునకును ఆంధ్రక్షత్రియుల ప్రాచీన[illegible] [illegible]మునకును [illegible] ప్రకటింపబడినవి. సంవత్సరమునకు ౩ గ్రంథములు [illegible] [illegible] ప్రకటింపబడును.

పద్మనాభయుద్ధము.

[illegible] వెంకటగిరి [illegible] ప్రభువులు [illegible] [illegible] ప్రభువులగు [illegible] పద్మనాభయుద్ధ[illegible] [illegible] పద్యరూపమున యిందు వెల్లడింపబడినది. వెల ౧_౧౨.౧

రామవిలాసము

[illegible]పురసంస్థానమును పాలించి ప్రజ్వలింపజేసిన [illegible] [illegible] తెలుగు ప్రాచీన ప్రబంధములోని [illegible] [illegible] [illegible] మిక్కుప్రత్యేకము ప్రకటింపబడినది.

వెల రు ౦__౧౦.

శేషధర్మము

[illegible]పురప్రకోట సంపాదించిన క్షత్రియప్రభువుల[illegible] [illegible] తెలుగు ప్రథమభాగము [illegible]

పైవన్నియు గ్రంథములను [illegible] [illegible] రు 2 లు [illegible]గలము. ఇయ్యవి ప్రథమవత్సర [illegible] [illegible] ప్రమాణములు యీసంవత్సరాంతము లోపల ప్రక[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]


ఆంధ్రరాష్ట్రము.

ప్రతిదినము ప్రకటింపబడు [illegible] పత్రిక [illegible] [illegible] యిందు [illegible] ప్రకటింపబడును. [illegible] [illegible] [illegible]

[illegible] — ఆంధ్రరాష్ట్రము [illegible]

హాస్యవల్లరీగ్రంథమాల.

సత్యలగవి



గ్రంథకర్త.

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు

విషయసూచిక

[illegible]

[illegible]

-ఊహాచిత్రం-

—(౧)—

మహాజనులకొరకై వ్రాయబడినది.

కొన్నికొన్ని [illegible] అపూర్వశక్తిగల అప్సరసలు
వాళ్లు బయలుదేరెదరు. ఆయప్సరసల్ని సంపూర్ణముగా [illegible]
కనిపెట్టలేము. [illegible] బయటకు [illegible]. వారి
[illegible] సంపాదనములు. [illegible]
[illegible]. టిక్కెట్లు అప్సరసలచేత [illegible] టిక్కెట్టు [illegible]
ఒకమనుష్యుడు పావలాగాని [illegible] గాని [illegible]
మన టిక్కెట్లు మనచేతికి రాదు. [illegible] టిక్కెట్టు [illegible] అంత [illegible]
వ్వండే టిక్కెట్టుమగుతా [illegible]. అయ్యో! [illegible]
అని [illegible]

గెంటిస్తాను, జాగ్రత్త అంటారు. ఒకప్పుడు మనమిచ్చిన పావ
లాకాసు బేడకాసు మొదలైనవి చెల్లనివి అని అంటారు. కాని
అవి తిరిగి మనచేతికి రావు. టిక్కెట్టివ్వలేదేమండీ అని అంటే
చెల్లని పావలా కాసిచ్చి టిక్కెట్టు తెమ్మంటావా అంటారు. చెల్ల
కపోతే మా పావలాకాసు మాకిచ్చెయ్యండి అంటే అలా పడవే
సినాను తీసుకో! అది ఎక్కడా కనుపడదు. బల్లమీదపడినట్లు
చప్పుడు కాదు. క్రిందపడినట్లు ఖంగుమని ధ్వనికాదు. మనచేతి
లో పడదు. మన జేబులో ఉండదు. ఇదేమైపోయినట్లు? టిక్కెట్టు
అమ్మవారు అపహరించినారని అనగలమూ? అటువంటిమాటె
ప్పుడు అనకూడదు. అంటే మన ప్రాణాలు దక్కవు. అటువంటి
మాటనకండి! పొరబాటుచేతనైనా అనకండి! అయితే మన
సొమ్మేమైపోయిందంటారా? అదేదో అమ్మవారు మ్రింగియుం
డును. బాటసారులపాలిటి దురదృష్టదేవతో, యెర్రమారిక
మ్మో, భూదేవతో, ఆకాశవాణో, దేవుడో, దయ్యమో, భూ
తమో, పిశాచమో, బ్రహ్మరాక్షసో, యేదో వకటి మనకు క
నబడకుండా టిక్కెట్లబల్లమీద కూర్చుండి కొందరికొందరి
డబ్బులు, బేడకాసులు, పావలాకాసులు, అర్థరూపాయకాసు
లు, రూపాయలు, అమాంతంగా చప్పుడుకాకుండా గుటుక్కు
గుటుక్కుమని మ్రింగుతుండును. అవి అందరిసొమ్ము మింగవు
ఎవరివో కొందరివిమాత్రమే. అందుచేత జాగ్రత్తగానుండవలెను!

మేమిచ్చినామండీ అని గట్టిగానడిగితే కనిస్టేబిల్సువారి స్వాధీ
నమేగనుక కూర్చున్నారని, నిల్చున్నారని, మాటదింపితే దిం
పినారని యెత్తితేయెత్తినారని, ఆవరణలో తిరిగినారని గాలిపీ
ల్చినారని నీళ్ళుత్రాగినారని మాట్లాడితే మాట్లాడినారని ఊరు
కుంటే నాలిముచ్చులాగు కూర్చున్నాడని, చూస్తే దయ్యాల
పోతులాగు చూస్తున్నాడని, కండ్లుమూసుకుంటే హాటయోగి
లాగు నటిస్తున్నాడని, కునికిపాట్లు పడుచున్నాడని, స్థలమాక్ర
మించుకొని పడుకున్నాడని పద్దోసేరము తలుపుకద్ది ఆరోపణ
గుంటితురు. అన్ని స్టేషనులకంటె దీర్ఘపురము స్టేషనులో బాట
సారులు మిక్కిలి యెక్కువజాగ్రత్తగానుండవలెను. ఆయమా
యగారడీ శక్తులు మళయాళభగవతులుఆదిశక్తులు పరంజ్యోతు
లుఅక్కడ చాలాయెక్కువగ నున్నట్లు కనుపడుచున్నది. దీర్ఘ
పురములో నొకమడుగున్నదికదా! అది నాగకన్యకల మడుగని
ప్రజలు చెప్తారు. పూర్వకాలమందు ఆకన్యకలు ఆమడుగులో
నెమ్మదిగా కాపురముండేవారు. పదివేలు స్త్రీపుర్షు బయలు దేరి
నతర్వాత మడుగులోనుండడానికి వీలులేక టికెట్లుగదిలో
ప్రవేశించినట్లు కనుపడుతుంది. ఆకన్యకలను బతిమాలు
కొందామంటే మనకుకనుపడవు. పేదవారుంటారు. భాగ్యవం
తులుంటారు. ఆడవాళ్ళుంటారు. పిల్లలుంటారు. ముసలివా
ళ్ళుంటారు. వారొకప్పుడు టికెట్టుకు కావలసిన సొమ్ము సరి

గ్గా తెచ్చుకొంటారు. ఆకాస్తా పనాగకన్యకలో టిక్కెట్టుబల్ల మీద కూర్చుండి యెత్తుకపోయినట్లాయెనా వారి పని మట్టమవుతుంది. టిక్కెట్టు మళ్ళీ కొనుక్కొందామంటే జేబులో డబ్బుండదు. కూడావున్నవారు క్రొత్తవారగుటచే నెవ్వరూ బదులివ్వరు. కీచుకీచు మేవావరుందే అవుతుంది. ఒకపూట ఆగుదామంటే అన్నంపెట్టేవారుండరు. ఇంటికి టెలిగ్రాపిచ్చుకొందామంటే అందుకుకూడ డబ్బుండదు. కాబట్టి జాగ్రత్త ఓహొజాగ్రత్త! మగీజాగ్రత్త! కబడ్దార్. ఇట్టి ఆపదరాకుండా నొక్క సాధనమున్నది. టిక్కెట్లమ్మేవారికి మనమీద నిండా దయవుంటే ఈయమ్మవార్లు మననాశెములు మ్రింగవు. వారి దయలేకపోతే లష్టాయించివేస్తవి. అందుచే వారిదయ సంపాదించండి! టిక్కెట్టుకు కావలసినసొమ్ముకంటె రెట్టింపుసొమ్ము తెచ్చుకొంటుండండి! పోయినసొమ్ముకై బెంగపెట్టుకొనకండి! మడుగులోనీళ్ళతోనో కన్నీళ్ళతోనో, తర్పణంవిడువండి! ఆస్టేషనులోపోలీసువారున్నారు. వారిపై హేడ్డుగారున్నారు. ఆయనగాని, ఆయనదగ్గర కనిస్టేబులనుగాని మీరుచిక్కువచ్చినపుడు సహాయముచేయుమని కోరవద్దు. వారు సహాయము చేయనప్పుడు చేయుట మీడ్యూటీకాదా అని అనవద్దు. ఆమాటన్నారా, మీకొంప తీసుకొన్నారన్నమాటే. ఆమాటనగానే వారు డ్యూటీఅంటావా అని మీదికెగురుతారు. మెడమీద చె

యివేసి కొంటుతారు. చెంపకాయకొట్టుతారు. ఏమై
నా అనవచ్చుకాని మీడ్యూటీకాదా అని అనకూడదు. అది
చాలాతప్పుమాట. వారివంటి గొప్పయుద్యోగస్తుల విషయ
మయి మనమటువంటిమాట అనగూడదు. వారు చెంపకాయ
కొట్టినా వారిమీద అప్పీలులేదు. అధికారులంతా వారికే జ
డిసేటట్లు కనుపడుతుంది; ఆహెడ్డుగారు, వారి కనిస్టేబిలులు
డ్యూటీకోసమక్కరుండలేదు. వారు గవర్నరుపని, యింకాపై
పని చేయతగ్గవారు గాని యుక్తాయుక్తము తెలుసగని ముసలి
ముండావాడు ఆపాటు బ్రహ్మదేవుడు గొప్పగొప్ప గవర్నరుప
నులు ముదలైన .విప్వాక దీర్ఘపురము రైలుస్టేషనులోనుండే
హేడ్డుగారికి కనిస్టేబిల్సుకు చిన్న వుద్యోగములిచ్చినాడు. కా
బట్టి వారిని మీడ్యూటీ కాదా అనకూడదు. అనేరుసుమీ
పొరబాటుచేత! సొమ్ముపోయినవారు లాంతెరుచూపించండి
మాసొమ్ము వెతుక్కుంటామనకూడదు. లాంతరు చూపుటవా
రి డ్యూటీకాదు. టిక్కెట్టెక్కడిస్తారని యడగకూడదు. ఆస్త
లం చూపించుట వారి డ్యూటీకాదు. రైలు యెన్నిగంటలకొ
స్తుందండి అని అడగకూడదు. అది చెప్పడం వారి డ్యూటీకా
దు. బండి తలుపు వేసివున్నది తీయించండని అనగూడదు. తీ
యించడం వారిడ్యూటీ కాదు. ఇది యెటువైపు రైలని అన
కూడదు. జవాబు చెప్పడం వారి డ్యూటీకాదు. వారి డ్యూటీ

యేమిటంటారా? డ్రెస్సు వేసుకోవడం, ప్లాటుఫారంమీద ని ల్చుకోవడం, మీడ్యూటీ కాదా అనిపరమదుర్మార్గులెవ్వరై నా తభానతుమాటాడితే వారిని గెంటడం,చెంపకాయలు కొట్టడం, వారిడ్యూటీ. కాబట్టిఆమహానుభావులైన గొప్పవుద్యోగస్థులవిషయమై మీరు జాగ్రత్తగానుండండి! కనిస్టేబులంటే గవర్నరుకంటె ఎక్కువ. ఎందుచేత నంటారా?గవర్నరుకు యె వరినీ కొట్టులో పెట్టుట కధికారంలేదు. కనిస్టేబులు కొట్టులో పెట్టవచ్చును, అందుచేత గవర్నరుకైనా మీరు జడియనక్కరలేదు గాని రైలుస్టేషనులోని కనిస్టేబిలుకు మీరు జడవండి?

—కౌన్సిలర్ల లక్షణములు.—



ఇప్పటికాలములో మునిసిపల్ పట్టణములలో మునిసిపల్ కౌన్సిలర్లగుటకై యనేకులు ప్రయత్నించుచున్నారు. అట్టిప్రయత్నములు చేయువారాపదవికి కావలసిన లక్షణములేవో సంపూర్ణముగ తెలిసికొని ప్రయత్నముచేసిన మిక్కిలి బాగుండును. అట్టి లక్షణములు తమ దగ్గఱలేకపోయిన పక్షమున నావిద్యలో నిదివర కారితేఱిన మహానీయుల పాదముల

దగ్గఱకూర్చుండి కావలసిన లక్షణము లన్నియు నేర్చికొని తరువాత నాస్థానములో కూర్చుండునట్లు మాండిది. వైద్యము నేర్చికొనుటకు గవర్నమెంటువారు పాఠశాలలు పెట్టించినారు. ఉపాధ్యాయులు కాదలచినవారు బోధనము నేర్చికొనుటకై కూడా వారి పాఠశాలలు పెట్టించినారు. ఈలాగే అన్నివిద్య లకు తగిన పాఠశాలలున్నవి. మునిసిపల్ కౌన్సిలర్లు కాదలచి నవారిని తయారుచేయుటకు తగిన పాఠశాలలు కాని కాలే జీలు కాని లేనపో్పుట మిక్కిలి విచారము. అటువంటి ప్రతి స్థాపనము లేనందున పెద్ద మొత్తములుగలవారై చిరకాలము నుండి మునిసిపల్ పనులు కుంటుములు వాసుకొనుచున్నటువం టిన్ని గబ్బిలములు చెట్లకొమ్మలను బట్టుకొని వ్రేళ్ళాడినట్లు మునిసిపల్ కచ్చేరీలను పట్టుకొని వ్రేళ్ళాడుచున్నటువంటిన్ని మునిసిపల్ సొమ్మును తమసొమ్మునుగా జూచుకొనుచున్నటువం టిన్ని ఆవిషయములో చాలా అనుభవము గలిగినటువంటిన్ని కౌన్సిలర్లను అడిగి వారిచేతనే కొన్నిలక్షణములు వ్రాయించి తెప్పించినాము. ఇది కౌన్సిలులో ప్రవేశింపదలచుకొన్న యె ల్లవారును గమనించి శ్రద్ధతో జదువవలయునని కోరుచున్నా ము. ఈలక్షణములను బాగా మనస్సునకు పట్టించుకొన్న పక్ష మున మిక్కిలి లాభము గలుగును. ఈలక్షణములు లేకపో

తరువాత మునిసిపల్ చట్టము కంఠపాఠముగ పల్లించి

నను గార్యములేదు. జ, వోలు హ్మాత్కువిలిగ వచ్చినను లాభ ములేదు. ఇది వేదముకంటె శాస్త్రముకంటె స్మృతికంటె పురాణముకంటె మిక్కిలి ముఖ్యమైనది. ఎందుకనగా మన మిప్పుడు వేదశాస్త్రాలు చదువుకొనవలసిన యవసరముపో యినది. మునిసిపల కౌన్సిలర్లు, తాలూకాబోర్డులు, డిస్ట్రిక్టు బోర్డులు మన కిప్పుడు స్వర్గములు, కైలాసములు, వైకుంఠ ములు. మన తపస్సులన్ని వాటికోసమె ధారపోయవలెను. ఆగౌరవములేకపోతే మనజన్మసార్థకమే లేదు. అదే లోకసేవ; అదే మానవసేవ, అదే ఈశ్వరసేవ; అదే అమ్మవారిసేవ. కా బట్టి పైన చెప్పిన బలమైన కారణములచేత యీక్రింద యిచ్చి నలక్షణాల పట్టికను జాగ్రత్తగా చదువవలయును.

లక్షణములు.

1. కౌన్సిలరు కాదలచినవాడు ఆపట్టణమునుబట్టి ఐదు వందల రూపాయలో వేయిరూపాయలో జాగ్రత్త పెట్టవలెను. ఇది యెందుకనగా లంచము లిచ్చుటకు గాదు, వార్డులలోను న్న కొందరు పేదవాళ్ళకు వరహా రెండు వరహాలు సహాయ ము చేయవలెను. ఇతడు ధర్మాత్ముడానోకాడో వార్డులోను న్న వోటర్లు పరీక్షచేయుదురు. ధర్మాత్ముడని తెలిసిన తరు వాత నతనికి తమ వోటిత్తురు. ధర్మాత్ముడుకాడు పర్య

యని తెలిసిన పక్షమునవా రతనికి వోటివ్వరు. కాబట్టి
యిది ధర్మము నిమిత్తమేకాని లంచము నిమిత్తముకాదు.

2. వోట్లలో తాగుబోతు లెవరో ముండల మారా
కోరు లెవరో తెలిసికొని వారిపట్టి జాగ్రత్తగా వ్రాయించి ద
గ్గరనుంచుకొని తాగుబోతులకు సారా సంతర్పణ చేయించవ
లెను. ముండల నుంచుకొన్నవారికి వారి ముండలద్వారా సి
ఫారసులు చేయించుకోవలెను. ఆయుంఖ్రుడుకత్తె సిఫారసు చే
యుటకై యున్నవారికిచ్చినట్లు ఒక కోక, ఒక కోడిపిల్ల, అర
టిపళ్ళు మొదలగునవి కానుక పంపవలయును.

3. తనకు వోట్లు వచ్చినప్పటికి రాకపోయినప్పటికి అ
న్ని వోట్లు తనపక్షమే వచ్చుచున్నవని యు [illegible] వాని
కొకళ్ళంకోకైన రానవను లేనియు [illegible] తేకయుండే
యటగిన సమర్థులను ప్రచారం చేయించుచుండును తన పక్షమును నుం
చుకొనవలయును. ఇట్లు చేయుట ముందుకనగా మునుపటికి ము
క్కువవోట్లు వచ్చుచున్నవో వారికే మన వోట్లు యిత్తామని
నిశ్చయముచేసికొనే మహా బుద్ధిమంతులు [illegible]
లో నున్నారు. అట్టివంటివారిమీద నిమంత్రం ప్రయోగించి
న పక్షమందది యమోఘముగా పనిచేస్తుంది. ఎవరికో ఒక
రికి వోటియ్యవలె నని నిశ్చయము చేసికొని అతడు గెలిచినా

సరే గెలవకపోయినాసరే అతనికే యిద్దామని నిబ్బరముగా వుండేవారు లోకములో తక్కువ. లోకుల పరివర్తనము గొప్పదాటు. కాబట్టి యీయుపాయము పదునెఱిగి ప్రయోగించినయెడల చాలపనిచేయును. ఇదిగాక వోటు ఫలానా వారికియ్యవలెనని సంకల్పము లేకుండా వట్టితలతోనే కొందరు మునిసిపల్ కచేరీలకు వచ్చుచుందురు. అట్టివంటి వారిమీద కూడ నీవాక్కులు పనిచేయుచుండును.

4. ఈక్రింది వాగ్దానములు వోటర్లతో ప్రమాణపూర్వముగ జేయవలయును.

మీరు సర్కారుస్థల మాక్రమించుకొని గోడ పెట్టుకొన్నప్పటికి అరుగు వేసికొన్నప్పటికి చూరు పెంచుకొన్నప్పటికి నేను వద్దనను. అడ్డుపెట్టను. రిపోర్టు చేయను. ఒకవేళవోర్వలేని వారెవరైనా అర్జీపెట్టినప్పటికీ యీస్థలం మూడు తరాలనుండి వాళ్ళదేయని గట్టిగా వాదనచేస్తాను.

మీయిష్టము వచ్చినన్ని మురికినీళ్ళు మీరు వీధిలోకి వదిలినప్పటికి మిమ్ములను ప్రోసిక్యూషను చేయుదునని నోటితోనేనన. నాచేతితో నేను వ్రాయను. ఒకవేళ యెవడైనా తెలివి తక్కువ నిర్భాగ్యుడల్లావ్రాసినప్పటికి వాడిని మంద

లించి వ్రాయకుండా చేస్తాను. ఒకవేళ వాడు వ్రాసినప్పటికి వీలైతే ఆకాగితము చింపివేస్తాను.

మీకు విరోధులైన వారిపేర్లు వోటరులీస్టులోనుంచి తగ్గించి వేస్తాను. వాళ్ళయిళ్ళకు పన్ను యెక్కువకట్టిస్తాను. వాళ్ళ తూముల్లోనుంచి కొంచెము నీరువచ్చినప్పటికి కొంప మునిగి పోయినదని వ్రాసికర్ర్యాషను చేయిస్తాను. మీకింటిపన్ను వృత్తి పన్ను తగ్గిస్తాను.

మళ్ళీ యెలక్షనునాటికే కాని యీమూడేళ్ళ మధ్యా మీవార్డులలోకి యెన్నడు రాను.

ప్రస్తుతము జ్ఞాపకములేనివి యికముందుమీరు కోరేవి అన్ని కోరికలు న్యాయమనకుండా అన్యాయమనకుండా నెరవేరుస్తాను.

౫ శక్యమైనంత పనిచేసి వోటర్ల జాబితాలో మనకు వ్యతిరేకముగావుండే వాళ్ళ పేర్లు తీయించి మన కనుకూలము గానుండే వాళ్ళ పేర్లు విశేషముగా చేర్చునట్లు యేర్పరచెదను.
ఈపంచలక్షణములు ముఖ్యముగా నుండవలెను.



మంచి సలహా

నా పేరు సలహాల సరిపయ్య. సలహా కావాలసినవారికి ఉచితంగా సలహా యివ్వడమే నా పని. నేను స్వార్థపరుడనుగాను. అందుచేత సలహా యిచ్చినందుకు డబ్బు పుచ్చుకోను. ప్రతి మనుష్యుడూ పబ్లిక్ గుడ్ (అనగా లోకోపకారం) చెయ్యాలసి వుది గనుక నేను కూడా కొంత లోకల్ గుడ్ (అనగా గ్రామస్థు లకు కొంత వుపకారం) చేయాలనుకొని యున్నాను. తన్ను తాపొగడుకొన్న పక్షమున తన్నుకొన్నట్లుంటుందనే సామెతున్నది గనుక, సామెత ప్రకారం నన్ను నేను పొగడుకో కూడదుగాని, నిజం చెప్పవలసివస్తే నావంటి మంచివాడు లేడు. ఈమాట వింటే మీరు నవ్వుతారుగాబోలు! నవ్వండి! పదిహే నుపళ్లు తెరచి నవ్వండి! నాకేమి విచారం లేదు. మీరెంతన వ్వినా నా మంచితనం యెక్కడికీ పోదు. ప్లీడర్లలాగున నేను డబ్బు పుచ్చుకొనకపోవడమే కాదు. సలహాకు వచ్చినవాళ్లకి నేను [illegible]. [illegible] [illegible], రాత్రి[illegible] అని [illegible] చెట్లు [illegible]. [illegible] నేలవేసి కొట్టాను. [illegible]. [illegible]. [illegible] చెప్పాను. [illegible]. [illegible] [illegible], [illegible] [illegible] [illegible]

పెరుగు పాలు పంపండి అని వేధించను. హూరాయింటిదగ్గర పడి గాపులు పడియుండ మని వేధించను. ఇటువంటి మంచివాడిని మీరెప్పుడూ చూచియుండరు. ఆత్మస్తుతి పరనింద లేని మహానుభావుడను. తక్కిన ఆవకతవక నిర్భాగ్యులవంటివాడను గాను. కొంచెమిచ్చుతక్కినగా బ్రహ్మరథం పట్టించుకోవలసినవాడను. కాని, దీనికేమి గాని కలికాలములో మంచివాళ్ళని గౌరవించేవాళ్ళు లేరు. మావంటి సజ్జనులకివి రోజులు గావు. ఆయనను భగవద్గీతలలో చెప్పినట్లు "నిష్కామకర్మ" నేను చేయదలచుకొని విష్ణువర్ధన పురజనులకొక మంచిసలహా ఇవ్వదలచుకొన్నాను. వింటే వినండి. విన్నారా మీరే బాగుపడుతారు. వినకపోతారా మీరే చెడిపోతారు. మీకు లాభమే గాని నావాళ్ళకు వాళ్ళికేదేమి లేదు. సాహసము మీరిబ్బందిపడుతున్నారని పదిహేను రోజులు రాత్రి పగలు వుదయం సాయంకాలం మధ్యాహ్నం అర్ధరాత్రి బాగా ఆలోచించి ఈసలహా చెప్ప నిశ్చయించుకొన్నాను. సలహాఅంటే పప్పుభక్ష్యాలు కొట్టడం కాదు. సలహాఅంటే మజాఖా అనుకొన్నారా యేమి? ఆసలహా యేమిటంటారా? చెప్తావినండి విష్ణువర్ధనపురంలో వొక "టవున్‌హాలు" ఉన్నది. అందులో వొక రీడింగురూమున్నది. అందులో నూటయాభైమంది చందాదారు లున్నారు. ఇందులో టవున్‌హాల్కు ప్రతిదినం సాయంకాలం వచ్చేవా

రొక పాతికమంది. అందులో పేకాటకోసం, చదరంగంకోసం, బిల్లియర్డ్సుకోసం వచ్చేవారిని మినహాయించగా చదువుకొనేందుకొచ్చేవారు రమారమి అయిదుగురు నలుగురుఅని చెప్పవచ్చును. ఇప్పుడు యుద్ధసమయము గనుక నింకొక అయిదుగురిని కట్టుకొనండి. పులిజూదం, గోలీకాయలుకూడా పెడితే మరికొందరొస్తారు. సరిలేనిదానికి విచారించిన కార్యమేమి? మొత్తంమీద చదువుకొనేందుకు వచ్చేవారు పదిమందనుకొండి. ఈరీడింగురూములో మెంబర్లుగా చేరకుండా, వారికే రమారమి యిరవైమంది రోజూవచ్చి సాయంకాలమప్పుడు 5 మొదలు 7 గంటలదాకా పత్రికలు చదువుకొంటారు. మెంబర్లయినవారు కానివారుకూడా వొక్కసమయంలోనే పత్రికలు చదువుకోవలసివస్తుంది గనుక మెంబర్లకు పేపర్లు అందకపోవడం. మెంబర్లు కానివార్లకు అందడం తటస్థిస్తూవున్నది. ఈ యిబ్బంది తొలగించుకొనుటకై మెంబర్లు పాతచట్ట మొకటి పైకి తీసినారు. 5 గంటల తర్వాత మెంబర్లు కానివారు టవున్ హాలులో నుండకూడదని యొకసూత్రమున్నది. ఆసూత్రమిప్పుడు అమలులోనికి తీసుకొనివచ్చినారు. అందుచేత మెంబర్లు కానివారి నోట్లో కరక్కాయ పడినది. పాపము! పత్రికలు చదువుకొనుటకు వీలులేదు. పాపము. చందాదారుగా చేరుటకు శక్తిలేదు. చేరితే నెలకు అర్ధరూపాయ యియ్యవలెను. అయి

తే మెంబర్లు కానివారు ప్రొద్దున 7 మొదలు 10 గంటలదాకా. సాయంకాలం 3 మొదలు 5 గంటలదాకా చదువుకోవచ్చును, అలా వచ్చుటకు పాపము వారికి వీలులేదు. ప్రొద్దున గృహకృత్యము లుంటాయి. సాయంకాలం వ్యాపార ముంటుంది. మెంబర్లకయినట్లే మెంబర్లు కానివారికీ అయిదు గం॥ ల తర్వాత తీయబడి. వారిపాలిటికి పెనుభూతమువలె యూనూత్ని మొకటొచ్చింది. ఇది సైంధవలక్షుబా గున్నది. 5 గంటలతర్వాత అటువంటివారందరు కేవర్లు చదువుకొనేందుకు వుపాయ మేమని నేను ఆలోచించినాను. వారు నావద్దకొచ్చి సలహా అడుగలేదు. అడుగకపోయినప్పటికీ నాఅంతట నేనే సలహాచెప్పుచున్నాను. అడిగితే మొనుపడితే నారేచెప్తారు. అడుగకుండా చెప్పడమే గొప్ప, నేనెప్పుడూ గొప్పపనులే చేస్తూన్నాను గనుక యిప్పుడీపనికూడా చేయదలచుకొన్నాను జాగ్రత్తగా వినండి! ఈసలహా చుట్టుకు రహస్యంగా వుంచండి. ఈసలహా టవుక్హాలు రీడింగురూములో మెంబర్లు కాకుండావున్న వారికోసమేకానిస్త్రీ వారికోసం గాదు. అట్టివారు నామీద విశ్వాసముంచి నాకు వందనములు చేయునక్కరలేదుగాని, రహస్యంగా వుంచండి. నేనిటువంటి సలహాలుచెప్పినానని తెలిస్తే నామీాద టవుక్హాలు మెంబర్లకు కోపం వస్తుంది. వారికికోపంవస్తే చెడిపోయేదేమి లేదుగాని, మెంబర్లకైనా మంచిది. మెంబర్లు కాకుండా

పుండేవారందరు 5 గంటల తర్వాత పేపర్లు చదువుకునేందుకు గొప్పవుపాయ మున్నది. అదేమిటంటే? మీరంతా రీడింగు రూములో మెంబర్లుగా చేరండి. ఇదేటయ్యా నీవుపాయము చందా యెన్నిరకాలు యిచ్చుకోలేకనేగదా మెంబర్లముగాక పోయింది. ఈవుపాయం మేమెరుగమూ, నీవు చెప్పేదేమిటని అంటారేమో అలాగనవద్దు! మొదట సత్యాగ్రహాలు కట్టిపెట్టి మెంబరుగా చేరండి! తర్వాత రోజూ వచ్చి పత్రికచదువుకోండి. మీరు యావజ్జీవం యీలాగు పత్రిక చదువుకోవచ్చును. ఉత్త ఉచితంగా యివ్వనక్కరలేదు. నూరుపాయలదాకా చందా సొమ్ము పెరిగినా మీరు సిగ్గుపడనక్కరలేదు. మీరు చందా యివ్వనక్కరలేదు. టవున్ హాల్కు రావడం మానివేయనక్క రలేదు. టవునుహాలు బంట్రోతు మీ యింటికి బాకీబాబితా పట్టుకొని వస్తుంటాడు. వస్తుంటే మీరుమట్టుకు వోపికపట్టి యిస్తాం లేరా, పంపుతాం లేరా అని మాత్రం మంటూవుండ వలె. కొంచెం నిక్కచ్చిగా అడిగినపక్షమున అంతయూ యివ్వ నేనేమూ యిస్తానంటూవుండండి. కొంచెము బాకీపుస్తకము మిమ్మ నడిగితే, పెద్దమొత్తాలువాళ్ళది వసూలుచెయ్యండి మేము యివ్వలేకపోతామూ అనండి. మీ మొత్తము పెద్దదే నప్పు డడిగితే యింతమొత్త మొక్కసారీ యిచ్చుకోగలమా? క్రమక్రమంగా యిస్తాము. ముందు చిన్నమొత్తాలవాళ్ళదగ్గి

రకు వెళ్ళివసూలుచెయ్యండి అనండి. మరిక్కొంచెం నిక్కచ్చిగా
బంట్రోతుమాట్లాడితే పూల్ తొక్క బద్దలుచేస్తా, చెప్పాన
న్నా తారతమ్యం లేకుండా మాట్లాడుతున్నారు. గెట్ అవే.
నాగుమ్మం తొక్కవద్దు. పోఅనండి. సెక్రటరీగారు అప్పుడప్పు
డు మీకుపత్త్రాలు వ్రాస్తారు. రిజిష్టరుపత్త్రాలు కూడాను
లా మసునోటీసు,లిప్పిస్తారు. వాటికేమి జడవనక్కరలేదు. వెర్రిభ్ర
మపడి భయపడి చంటా లియ్యనక్కరలేదు. పొరబాటున చెప్పు
ళ్ళకు కుంచెళ్ళు బెదరవు. వేడినీళ్ళకు యిండ్లు కాలవు. ఆ ఉపాయము
తెరుగక మీరు చిక్కులుపడుతున్నారు. నాలోపం లేకుండా
నేను రహస్యం చెప్పివేసినాను. మర్మం విప్పివేసినాను. అలా
భం పొందలేకపోతేమీదేలోపం. తెలివితక్కువవాళ్ళైపోతారా
పొండి. తెలివైనవాళ్ళైతే నాసలహా వినండి. మీరాస్త్రేను. నా
హాసంచేస్తేవుంది. బ్రతుకుడబ్బు ఆలోచించి మిమ్మల్ని కాపాడుతాను, తి
నిపోని సందేహాలు భయాలు, సిగ్గులూ, మొహమాటాలు ప
ట్టుకోగూడదు. అటువంటివి పెట్టుకున్నారా మీకేక్షేమం లేదు.
ఇక మీమొఖము చూడను, మీకేసలహా చెప్పను. మీరు పో
నాఉతా చెల్లు. ఎవరికివారే యమునాతీరం.

—జనాభాలెక్క—



అయ్యా !

నావల్ల నేదైనా లోపముంటే నన్ను మీరు శిక్షచేస్తే ఆశిక్షకు వప్పుకుంటాను. నాకు సరిగా చదువురాదు. చిన్న వ్పుడు నేను బడిలోనికి వెళ్ళి పంతులుగారిచేత వీపు బద్దలగు నట్లు దెబ్బలుతిని యెట్లైటో వ్రాలుచేయుటమాత్రము నేర్చి కొంటిని. వ్రాయుటలోగూడ అప్పుడప్పుడు తప్పులు వచ్చుచు నే యుండును. ఇంత తెలివిగల నన్ను నాకన్న తెలివిగలకొం దరు జనాభాయధికారులు జనాభాలెక్కలు వ్రాయుటకై వుత్తరువుచేసిరి. చదువురాదని నీవు వారితో జెప్పుకొనలేదాయని మీకు సందేహము తోచవచ్చును. అట్టి సందేహమునకు బనిలేదు. ఆయధికార్లవద్దకు వెళ్ళి నేను « మహాప్రభూ! నాకు చదువురాదు. నాకీయుద్యోగము తీసివేయవలయు" నని యెన్ని విధములనో ప్రార్థించితిని. నాప్రార్థనలు జనాభా అధికారులు సరిగా వినక దర్శనమే యివ్వక విన్నప్పుడు «ఓహో నీకు చదువు రాదేమిపాపము." అని వేళాకోళముచేసి "చచ్చినట్లు చేయవలెను. లేకపోతే నిన్ను డొక్కచించి వేస్తాను. మూడు మాసములు జైలులో వేయిస్తాను. మట్టితట్టలు మోయిస్తాను. జరిమానా వేయిస్తాను. నీకు చదువు రాదంటే మే

మునమ్మను. నమ్మకముగల మాతాభేదారులు నీకు చదువు
వచ్చునని చెప్పినారు. నీమాట నమ్మను. పో. గెంటవోయి
బంట్రోతు. వీనిని మళ్లీ యెప్పుడు రానీయకు,, మని తమ
యధికారమంతయు నామీదనే చూపి నావిషయమున యమ
ధర్మరాజు వాహానమువలె ప్రవర్తించిరి. ఆమాటలు విన్నపిద
ప నాజాతకము మంచిదికాదనిన్ని కర్మమనుభవింపకతప్పదని
న్ని తోకచుక్కలు సప్తగ్రహాకూటములు వచ్చిన సంవత్సరము
లలో మనుష్యులకిటువంటి చిక్కులు రాకతప్పవనిన్ని అనుకొ
ని పనిచేయుచూనితిని. గోరుచుట్టుపై రోకలిపోటన్నట్టు నాకిం
కొకకర్మముకూడ సంభవించినది. నేను కాపురమున్న వీధిలో
నన్ను ఎన్యూమరేటరుగా వేసినపక్షమున ఆవీధివారినందరిని
యెరుగుదును గనుక యెవరిచేతనైనా సులభముగా వ్రాయిం
చుకొందును. అట్లుగాక నాయింటికి మైలుదూరమున నున్న
చోటవేసిరి. అందులో మాలపల్లికివేసిరి. బ్రాహ్మణముండా
కొడుకునుగదా! నాకు మాలపిల్లిలో వేయడమే యన్యాయ
మని యధికారులతో చెప్పుకోగా ,,బ్రాహ్మణ్యం గీహ్మ
ణ్యం నాకు తెలియదు. వెళ్ళి డ్యూటీ చేయకపోతే డొక్క
చీలిస్తా'' నని యధికారులు సెలవిచ్చిరి. అటుమీద నేను సూ
పరువైజరుగారి వద్దకు వెళ్లి కాగితములడిగిపుచ్చుకొని యీ
ఫనియున్న రెండు మాసములకు రెండార్లు పన్నెండుమాసా

యనుబిచ్చి లెక్కలు వ్రాయుటకు గుమాస్తానేర్పరచుకొని వ్రా
యించనారంభించితిని. ఇందాకా చెప్పమరచితిని. ఇంకొక యు
న్యాయమకేటరు జబ్బుపడి మానుకోగా అతని యిల్లుకూడా నా
కేయిచ్చిరి. వ్రాతలో నాకుగొన్ని సందేహములు తోచినవి.
ఆసందేహములు విని నాకు శంకానివృత్తి గలుగునట్లు చేయ
వలసినదని పెద్దలనందర ప్రార్థించుచున్నాను.

1. జనాభాలెక్కలు వ్రాయుటకై నేనొక భోగము
సానియింటికి వెళ్ళినప్పుడు అది నాసంక కను రెప్పవేసి చూచి
'నిన్నెవరునమ్మన్నారిక్కడికి, నీ వెందుకువచ్చినావ'ని యడిగె
ను. జనాభాలెక్కలనిమిత్తము వచ్చినాను. సర్కారువారు పంపి
నారు. మీయింట్లో యెందరున్నారో చెప్పమని నేను జవాబు
చెప్పితిని. అనగా 'నేను చెప్పేదిలేదుపో. నాయింట్లో యెంద
రున్నారో ఆయధికార్లకే తెలుసును. వారినే యడుగువెళ్ళు'
అని బదులు చెప్పెను. దాని యింట్లోనున్న జనసంఖ్యనుగూ
ర్చి అని చెప్పినట్లు జనాభాయధికార్లను వెళ్ళి అడగవలెనా?
దానినే వెళ్ళి అడగవలెనా?

2. 10 మార్చి తారీఖున యెవరైనా యొక్క పెద్దమను
ష్యుడు భోగముదాని యింట్లోగాని బ్రాందీషాపులోగాని డ
బ్బాట్రి అనే చీట్లపేకలోకాని యున్నపక్షమున అతనిని

అక్కడనే యున్నట్టు వ్రాయవలెనా? యింటిదగ్గర యున్నట్టు వ్రాయవలెనా?

3. మాలగూడెములోనికి ప్రతిదినము నేను వెళ్ళుచుందునుగదా. ప్రతిదినము జందెములు తీయవలెనా? లేక చిట్టచివరకు ప్రాయశ్చిత్తం చేయించుకొన్న చాలునా?

4. సూపరువైజరుగా రెక్కడికి రమ్మంటే అక్కడికి యోగ్యమనేటట్లు వెళ్ళవలెనుగదా, ఆయన యొకవేళ తానుంచుకొన్నదాని యింట్లో కూర్చుండి అక్కడికి రమ్మన్న యెడల వెళ్ళవలెనా? వెళ్ళకపోయినయెడల ఆజ్ఞకు వ్యతిరేకముచేసిన వారమగుదుమా కామా?

5. 10 మార్చి తారీఖున రాత్రి యెవడైన యొకమనుష్యుడు నేను వెళ్లినప్పటికి చచ్చిపోవుటకు సిద్ధముగా నున్నపక్షమున అతడు చచ్చినట్టు వ్రాయవలెనా? బ్రతికినట్టువ్రాయవలెనా? ప్రాణము పోలేదుగావున చచ్చినట్టు వ్రాయుట యబద్ధమగును. అరగంటలోనో పావుగంటలోనో పోవునుగాన బ్రతికియున్నట్టు వ్రాయుట అంతకన్న యబద్ధమగును.

6. నేను మాలపల్లికి వెళ్ళునపుడునన్ను మాలవాళ్లు తాగి కొట్టినపక్షమునగాని నన్ను కుక్కలు కరచినపక్షమున

గాని నావైద్యపుకర్చులు బిల్లుచేసి పుచ్చుకొనవలెనా? నేను స్వంతముగానే వహించవలెనా?

7. జనాభాలెక్కలు వ్రాసినతరువాత మెచ్చుకొని యిచ్చేసర్టిఫికెట్లు యెప్పుడైనా యెందుకైనా పనికివచ్చునా?

8. గ్రామములో ఆకాశరామన్న అర్జీలిచ్చి యిప్పించి తప్పుసాక్ష్యములిచ్చి యిప్పించి జీవనముచేసే మనిషివృత్తి, అకాలములో అర్జీలు, తప్పుసాక్ష్యములు యిచ్చుట యిప్పించుటయని వ్రాయవచ్చునా? కూడదా? అట్లు వ్రాసినయెడల అతడు పరువునష్టమునకు చార్జీ తీసికొని రావచ్చునా?

ఈసందేహములకు జబాబు వ్రాయవలెను.

నేను పనిచేయు వీధిలో అమ్మవారుగుడి కలదు. దానికికూడా నెంబరు వేయుటచేత లోపలున్నవారిపేరు వ్రాయక తప్పదని నేనిట్లు వ్రాయగా, నేవ్రాసినది తప్పని సూపర్వైజరుగారు తిట్టిరి. ఆయనకు రూల్సు అర్థము కాలేదని నాదేసరియని నేనుదెబ్బలాడితిని. మాయిద్దరతగాదా పెద్దమనుష్యులు తీర్చెదరుగాక.

అమ్మవారిగుడి

నెంబరు___176

పేరు—పెంటాలమ్మ.

వయస్సు—700 యేళ్ళు.

వృత్తి—కలరా మశూచికము ఆటలమ్మ పొంగు మొదలయిన రోగములు జనులకు తెచ్చి ప్రజలవల్ల మొక్కుబళ్లు కుంభము మేకపోతులు కోళ్ళు మొదలయినవి తినుట.

చదువగలదా లేదా—చదువురాదు.

మూగ గుడ్డి మొదలైనవి కలవా—మాటలాడలేదు. కదలలేదు. ప్రత్తికాయలవంటి గ్రుడ్లు పెట్టుకొని చూచుచుండును.

ఆడదా మగవాడా—ఆడది.

పెండ్లయినదా వితంతువా—వితంతువు పిల్లలులేరు.

ఏజిల్లా పుట్టినది—గోదావరిజిల్లా.

జాతి—హిందువు.

ఇట్లు

మానవమతి మారెయ్య,

కొంకిరిగడ్డ.

—దుర్వాసన మహిమ—

(హనుమంతరావుగారు, శేషగిరిరావుగారు ప్రవేశించుచున్నారు)

హను—ఏమోయి శేషగిరిరావూ! మీ రణరంగపురంలో యింత దుర్వాసన వున్నదేమి? అందులో ముఖ్యముగా వినాయకస్వామిగుడిదగ్గఱ యిటువంటివాసన వుండవచ్చునా! స్వామి సేవకొఱకు పదిమంది పెద్దలు చిన్నలు వచ్చి పొయ్యే స్థలంకదా! విశేషించి యిది గోదావరి ఒడ్డుకూడాను. అందరు స్నానానికి వచ్చి వెళ్ళేచోట ఇక్కడ మురికినీళ్ళు నిలవచేయడం బాగున్నదా? ఇటువంటి పట్నాం నేనెక్కడ చూడలేదయ్యా.

శేష—అబ్బో, మీ వూరింతకంటె బాగున్నదిగాబోలు. మీ వూళ్ళో నిన్న మొన్నటిదాక మంచినీళ్లే లేకపోయినవి. మాది పురాతనపట్టణము. మాపట్టణము పసుపుబొందు కట్టుకొని నగలు లేకుండా వుండే ముసలిముత్తైదు. మీవూరో కొత్తకొత్తగా బయలుదేరిన పట్టణము. మిసమిసలాడు పడుచుభోగందానివంటిది. దానిక పోరు లెక్కువ. మాగాను

కార్లు బైసికిళ్లు వీధుల్లో వెళ్లుతుంటవి. నే నొక్కమాట చెప్తాను విను. ప్రపంచ మంతలోకి హిందూదేశమే శ్రేష్ఠమై నది. అందులో మన చెన్నపురి రాజధాని మి శ్రేష్ఠమైంది. అందులో గోదావరిజిల్లా నిక్కిలి ప్రశస్తమైనది. అందులో మా రణరంగపురము మాణిక్యమువంటిది. అందులో వినాయకస్వామివీధి అన్నివీధులలోకి రాజువంటిది.

హను—ఓరిబాబో! నీ యాత్మస్తుతి పరసింపు హద్దు లేకుండా వున్నదే. లోకంలో నీ పట్టణమంటి పట్టణంలేదు కాబోలు. ఆహాహా! ఏమి అహంభావమయ్యా!

శేష—అహంభావమా నాది? నీవంటివాళ్లగాని దేశాభిమాన ముండవలెనని గొప్పగొప్ప సభలలో గొంతులు చించుకొనుచు మాట్లాడి గంతులువేస్తారు. నాది దేశాభిమానము కాని అహంభావం గాదు. ఒక్క దేశాభిమానమే గాకుండా గ్రామాభిమానము, వీధి అభిమానము గూడా యున్నది.

హను—వీధులు అభిమానమేమిటిసు. కొంపల అభిమానం సముకూడా నీకువున్నది.

శేష—తెలివితక్కువ [illegible]
అనర్థము. [illegible]

టీవారు దేవుడిగుడివద్ద మంచినీరాట రేవుదగ్గర ముక్కు బద్ద
లయ్యేటట్టుగా యింతకంపు కొట్టేటట్టు యెందుకువేశారో నీ
కేమన్న తెలుసునా? నీవేమన్న శాస్త్రాలు చదువుకున్నావా? ఓ
అంటె థం రానివాడవు. నీవా మామున్సిపాలిటీని వెక్కిరించే
ది? గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించిందట! నీతెలివికి మామున్సిప
లువారినా వేళాకోళం చెయ్యడము? ఆవాసన ఆలాగున వుం
డడంలో యెంత ప్రయోజనమున్నదో దానిపరమార్థమేమి
టో దానితత్వమేమిటో నీకేమైనా తెలుసునా? తెలియని వా
డవు తెలియనట్లు వూరుకోవు! ఏమన్న అంటె నీకు కోపము
వస్తుంది.

హను—ఓరి నీఅహంభావంకూలా! యీదుర్వాసనలో
పరమార్థము, తత్వముకూడాఫున్నది? ప్రయోజనంకూడా వు
న్నది? నీవు చాలా గొప్పవాడవోయి. నీకేదన్న మంత్రిపని
యిస్తే చాలా బాగుంటుంది.

శేష—నావంటివానికి మంత్రిపని యిస్తే నీవంటి తెలివి
తక్కువవాళ్ళు యిటువంటి అవకతవక ప్రశ్నలు వేయడానిక
అవకాశముంటుందా? ప్రశ్న వేసేటప్పటికల్లా నిన్ను జెయిల్లో
పెట్టించను! నావంటివాడి చేతులో అధికారం లేకపోబట్టి నీబో
టులుసాగుచున్నాయి. తెలియకపోతే తెలిసినదని అనుగు,

నేర్చుకో. తెలియదన్నందువల్ల అభిమానము లేదు. అభిమాన పడితే తెలివి తేటలు రావు.

హను.—సరేనోయి! అడుగుతున్నాను. దయచేసిచెప్పు డు. ఈకంపులోవున్న ప్రయోజన మేమిటో పరమార్థమేమిటో తత్వమేమిటో స్పష్టముగా జెప్పు.

శేష.—శహబాస్! ఆరాకడ కొచ్చావు బాగుంది. ముందుగా నామాటవిని ఆతరువాత నీయిష్టమువచ్చినట్టు నీవు షేలుకోవచ్చును. మాముస్సిపాలిటి వాళ్లు చాలాగొప్పవాళ్లు బుద్ధికి బృహస్పతివంటివాళ్ళు. అందుచేత యెన్నివిధముల చేత నో ఆలోచించి యీదుర్వాసన యిక్కడ వుండడమే మంచి దని నిర్ణయించినారు.

అందుకనేక కారణములున్నవి. మొకటి దేమిటంటే మావూళ్ళో, వుండేమనుష్యుల ముక్కులన్ని వాటర్‌ప్రూఫ గొడుగులలాగ వాసనప్రూఫ్ ముక్కులు చేయవలెనని మా వాళ్ళ అభిప్రాయము. నీబతుకు బెట్టుకొని యిటువంటి గొప్ప ఆలోచన నీవెప్పుడైన విన్నావా?

హను.—(నవ్వుచు) ఆహాహా! గొప్పఆలోచన యెన్నడు వినలేదు.

శేష—వడ్డించనట్టేవుంది అనవ్వు. సిగ్గులేని మొగానికి నిన్వేళింగారమన్నాడు. దానిప్రయోజనం తెలుసుకో చెప్తాను. మావూరిమనుష్యులు అనేకగ్రామాలకు వెళ్లుతుంటారు. చెన్నపట్టణం వెళ్ళవచ్చును. విశాఖపట్టణం వెళ్లవచ్చును. అక్కడవీధులలో దుర్వాసన బయలుదేరవచ్చును. అదివరకు దుర్వాసన అలవాటుగాకపోతే ఆవాసనతగలగానే వాళ్ళకు జబ్బుచేయవచ్చును. ఇక్కడే దుర్వాసన మొదటినుంచి అలవాటుంటే యెటువంటి దుర్వాసన స్థలంలోకి వెళ్ళినా మావూరివాళ్లకొకలక్ష్యముండదు. అందుచేత మావూరివాళ్ళు ప్రపంచంలో యెంతకంపులో నెళ్ళినప్పటికి యేమిబాధలేండా చేయడంకో సరమైన యీకంపు ఏర్పాటుచేసినారు. ఈకంపుమరియొకచోట పెడితే చాలామందికి దీనివుపయోగం కలుగకపోతుందేమోనని యిది మంచినీరాటరేవున దేవునిగుడిదగ్గఱ చాలామందివచ్చేచోట పెట్టించియున్నారు. అదిగాక మనుష్యులకు కష్టములుబాధలు ఎక్కువ అలవాటైతే మంచిది గాని సువాసనలు షోకులు మలయమారుతములు పువ్వుతోటలు మొదలైనవి వుండగూడదు. అటువంటివి అలవాటు పడితే మనుష్యులు సుకుమారులై చెడిపోతారు. అటువంటి అలవాట్లు లేకుండా మొదటినుంచి దుర్వాసనలకు మనుష్యులు అలవాటు పడితే యెటువంటి స్థలములలోకి వెళ్ళినప్పటికి మావూరివాళ్ళు శ్రమ

పడకుండా పోయిగావుంటారు. యివన్ని ఆలోచించి మావాళ్లు బుద్ధిమంతులు గనక యిదియేర్పఱచినారు.

ఇంతేనా కారణములు? ఇంకా యేమయినా వున్నవా?

శేష.——ఇంతేనా! కావలిస్తే యింకావున్నవి. ఇసుక పాతరవంటివి. ఇంకాకొన్ని చెప్తానువిను. మావూరి కౌన్సిలర్లండఱు సంఘసంస్కర్తలు; మహాసంస్కర్తలు. ప్రజలందఱు విగ్రహారాధనములుచేసి పాడైపోవడం వారికి యిష్టములేదు. అందుచేత దేవాలయముదగ్గఱకి ప్రజలను రాకుండా జేయుటకై యిది కల్పించినారేమోనని తెలుస్తున్నది. అలాగే గోదావరిస్నానాలవల్ల ఫలంలేదని అక్కడికికూడా ప్రజలను వెళ్లకుండాచేయడం వారి వుద్దేశంలాగ కనపడుతున్నది. అదిగాక యీకంపు యిక్కడ వుండడంవల్ల ప్రజలు చాలాసేపు ముక్కుమూసుకొని యుండవలసివచ్చును. ముక్కు చాలాసేపు మూసుకోవడంవల్ల జనులు ప్రాణాయామంజేసి యోగులు కావచ్చును. ప్రజలందరు యోగులు కావలెనని మంచిసంకల్పంకూడా మావాళ్లకుండవచ్చును. ఇవన్ని అటుండగా మేటికిరీటమువంటి మరొక గొప్ప ప్రయోజనంకూడా దీనివల్ల వుంటుందని నాఅభిప్రాయము. అదేమిటంటే హిందూదేశంలో ముఖ్యంగా మా పట్టణంలో జనాభివృద్ధి హద్దు పద్దు లేకుండా అవుతూన్నది. అందువల్ల కఱవులు విశేషముగా సం

భవిష్యత్తునన్నవి. కాబట్టి యేలాగైనా జనక్షయం కావడ మవసరం. ప్రత్యక్షంగా మనుష్యులను చంపలేము. ఇటువంటి దుర్వ్యాసన వున్నట్టయితే దీనిశక్తివల్ల జ్వరములు, విషూచి, మశూచి, బోదకాళ్లు మొదలైన నానారోగములు పుట్టి జనక్షయ మవుతుంది. కొంతక్షయమైతే మిగిలినవాళ్ళు సుఖపడవచ్చును. ఈ వుద్దేశము మా మున్సిపలు వారికి లేదుగాని లేకపోయినప్పటికి దానివల్ల గొప్ప ప్రయోజన ముందని నేను సంతోషిస్తూ వున్నాను. చూచావా! ఎన్ని యుపయోగము లున్నవో.

కాను—నీయుపయోగములు మండినట్టే వున్నవి.

శేష—ఇటువంటి మంచిమంచి యుక్తులు నీదగ్గఱ చెప్పడం నాదే బుద్ధితక్కువ. నీమట్టితలలోకి నాయుక్తులు యెక్కుతాయా? నీ యెదుట నావాదమంతా బూడిదలోబోసిన పన్నీరయినది. ఛీ! నీతో వాదంచేయకూడదు. నీదారిని నీవుపో నాదారిని నేను పోతాను.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)



—చావువార్త చల్లగా చెప్పుట—



(రాజు, మంత్రి ప్రవేశించుచున్నారు.)

రాజు—మన మీ వేటకువచ్చి చాలాదినము లైనది. వేటాడుచు రెండుమాసము లడవిలో నున్నవా రెవ్వరు లేరు. ఇంటిదగ్గఱి వర్తమాన మేమియు దెలియుటలేదు.

మంత్రి—ఇంటిదగ్గఱ మఱేమి తొందర లుండవని నా యభిప్రాయము. ఆ విషయమై మీరు మనస్సులో కించ పెట్టుకొనవద్దు.

రాజు—మన పట్టణమునుండి సేవకు లెవ్వరు వర్తమానము దీసికొని వచ్చుటలేదేమి?

మంత్రి—అదిగో మన సేవకుడు వచ్చుచున్నాడు. వానివలన క్షేమసమాచారము తప్పక తెలియగలదు.

(అప్పుడు సేవకుడు ప్రవేశించుచున్నాడు.)

సేవ—(తనలో) ఈ వర్తమానములు నే నేలాగున చెప్పుదును? ఎట్లైనను జెప్పక తప్పదు. అందుచేత చల్లచల్లగా జెప్పెదను. ఒక్కమారు చెప్పినపక్షమున రాజుగారి గుండె పగిలిపోవును. (అని ప్రకాశముగా) దండము మహాప్రభూ!

రాజు—ఏమిరా! మీ యమ్మగారు బాగున్నారా? ఏమి వార్తలు చెప్పుమన్నారు?

సేవ—అమ్మగారికి మొదట కొంచెము జబ్బుచేసిందండి.

రాజు—ఏమీ, జబ్బుచేసినదా? అయ్యో వైద్యము చేయలేదా?

సేవ—అయ్యో! వైద్యము చేయకేమండి. చేయించాము. కాని బాధ తగ్గలేదు.

రాజు—మరియొక వైద్యుని బిలువలేదా?

సేవ—పిలిచినామండి. వైద్యములు చేయించినాము. కాని బాధ తగ్గలేదు. రాత్రి పగలు నిద్రాహారములు లేక ఆమె శూలనొప్పిచే బాధపడినది. అమ్మగారు కూర్చుండలేరు. పరుండలేరు. నిలువలేరు. పురిసెడు మంచినీళ్లైన లోపలికి వెళ్లుటలేదు. దగ్గరనున్నవా రందఱా బాధ చూడలేక పోయినారు.

రాజు—అయ్యయ్యో! అంతబాధపడుచున్నదా? అంతబాధ పెట్టుటకంటె భగవంతుడు చంపివేసినను మేలే.

సేవ—చిత్తము. ఆలాగే జరిగిందండి. భగవంతుడు చంపివేసినాడు.

రాజు— అయ్యయ్యో! చనిపోయినదా! ఎన్నాళ్లై యినది?

సేవ—పదియేను దినము లైనదండి.

రాజు—సరే, మా పిల్లవాడు బాగున్నాడా?

సేవ—తల్లికోసము బెంగపెట్టుకొన్ననా రెల్లాగుందురో, అబ్బాయిగా రల్లాగున్నారు.

రాజు—ఏమి! అతనికిగూడ ప్రమాద మేదియు రాలేదు గదా.

సేవ— దేవరవారితో సబ్ధము నేను చెప్పజాలను.

రాజు—నిజమే చెప్పవోయి. ఏమి జరిగినది?

సేవ—తల్లికోసము బెంగపెట్టుకొని పిల్లవాడు కూడ గతించెను.

రాజు—హరిహరీ! ఎంతకష్ట మెంతకష్టము. మాపిల్ల బాగున్నదా?

సేవ—అన్నగారు తల్లి పోయినతరువాత పిల్ల బాగుండునా?

రాజు—ఆమెకు జబ్బుచేసినదా యేమిటి?

సేవ—జబ్బే లేదండి.

రాజు—నెమ్మదిగా నున్నదా?

సేవ—నెమ్మదిగా నెట్లుండునండి?

రాజు—ఏమిజరిగినది చెప్పవోయి?

సేవ—చెప్పుట కేముస్నదండి, జబ్బేమీ లేకుండానే జెంగచేత చనిపోయినదండి.

రాజు—సరే. యికనేను పట్టణమునకు రానక్కరలేదు. నీ వింటికి వెళ్ళి నేను పెంచుచున్న గువ్వను నాకు దెచ్చిపెట్టు దానితో గాలక్షేపము జేసికొంటాను.

సేవ—మీకది యెంతో ప్రియమైన వస్తువని నాకు తెలిసినప్పు డది బ్రతికియుంటే నేను తీసుకొని రానా?

రాజు—అదికూడచ నిపోయినదా?

సేవ—నిప్పులోబడినపిట్ట చావక బ్రతుకునా?

రాజు—ఏమీ! నిప్పులో నెందుకు పడినది?

సేవ—మేడ కాలిపోయినప్పుడు నిప్పులో బడినది.

రాజు—ఏమీ నామేడ కాలిపోయినదా! అంత యుపద్రవ మెట్లువచ్చినదిరా!

సేవ—పందిళ్ళంటుకొన్న తరువాత మేడ కాలకపోవునా?

రాజు—పంది ళ్ళెందు కంటుకున్నవి?

సేవ—కాగడావల్ల పంది రంటుకొన్నది.

రాజు—కాగడా యెందుకు వేయించవలసివచ్చినది?

సేవ—స్మశానభూమికి రాత్రి కాగడాలు లేకుండా యెట్లు వెళ్ళగలను?

రాజు—మీ యమ్మగారుగాని పిల్లలుగాని రాత్రి పోయినారా యేమి?

సేవ—వారు పగలే పోయినారు. రాత్రిపోలేదు.

రాజు—ఇంక రాత్రిపోయినవా రెవరు మరి.

సేవ—మీ తమ్ముడుగారు రాత్రిపోలేదా?

రాజు—ఏమీ! మా తమ్ముడుగూడ చనిపోయినాడా? సరే సరే. నీవు వెళ్ళు నేను పట్టణమునకు రాను. ఇక్కడనే యుండెదను.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

—•మూషిక మహాసభ•—



ఆఖరనామసంవత్సర పూర్వాషాఢమాస బహుళ అమా
వాస్య క్రొత్తమంళవారమునాటి రాత్రి మూలానక్షత్రయుక్త
వృశ్చికలగ్నమందు గోదావరి యొడ్డున ప్రస్తుతము రమారమి
సంవత్సరమునుండి పాడుపడి నిర్జనమైన వాడవీధిలోనున్న యొ
కపాడుకొంపలో దక్షిణపుటింటిలో ఉత్తరపు గోడప్రక్కను
కుడచేతిమూలగానున్న పెద్దకన్నములోని లోపలిభాగములో
దిగువప్రక్కను మూషికమహాసభ జరిగెను. ఆసభకు పందికొ
క్కులు, ఎలుకలు, చుంచులు చిట్టెలుకలు, మూసెలుకలు మొ
దలగునవన్నియు వచ్చెను. అందొక పెద్దపందికొక్కు అగ్రాస
నాధిపత్యము వహించెను. అగ్రాసనాధిపతిగారికి కుర్చీలు బల్ల
లు లేకపోయినను తవ్విపోసిన మట్టిమీద అగ్రాసనాధిపతిగా
రెత్తుస్తమున కూర్చుండిరి. కార్యదర్శియయిన పారపండ్ల
బక్కయెలుకయొకటి ముందుకువచ్చి యీక్రిందవిధముగా నుప
న్యసించెను:—

పూజ్యులయిన మహాసభాసదులారా! కొక్కుకుల శ్రే
ష్ఠుడయిన మహాసభాపతీ! నేనిదివరకెన్నడు సభలలోనికివచ్చి
ఉపన్యాసముచేసిన వాడనుగాను. అందుచేత నాయొక్క ప్రసం

గములలో చాలతప్పులు రావచ్చును. పిల్లలయొక్క వచ్చిరాని మాటలు తల్లిదండ్రులు విని యేప్రకారముగా సంతోషింతురో నాయొక్క తప్పుమాటలను గూడ ఆప్రకారముగానే విని మన్నించకోరుచున్నాను. కన్నములు త్రవ్వుటలోను, జాతిగోడలనయిన, క్షణములో పిండిపిండిచేయుటలోను, ఇనుపెట్టెలనయిన గొరికివేయుటలోను, మూతలు పడతోసి యెటువంటి వస్తువులనయిన గ్రహించుటలోను, అసమానప్రజ్ఞ కలిగి మహా విద్వాంసులైన మీవంటివారియెదుట నావంటికంచిజ్ఞులోకము లేచి ఉపన్యాసము చేయబోవుట అతిసాహసము. అయినను మీవంటి పెద్దలందరు నన్నొక పెద్దగా జేసి కార్యదర్శిగా నియమించి, ఉపన్యాసము చేయుమని గౌరవించుటచేత, నేను నిర్భయముగా ముందుకు వచ్చియున్నాను. ఈసభయొక్క ముఖ్యోద్దేశ్యములన్నియు గౌరవనీయులగు మన అగ్రాసనాధిపతిగారే విన్నవింతురుగాన నింతటితో విరమించుచున్నాను.

అప్పుడు అగ్రాసనాధిపతిగారు లేచి ఉపన్యాసము చేయబోగా చప్పట్లు చరచుటకు చేతులు లేనందున మూషికములన్నియు పండ్లు పటపటకొరికియు, తోకలుఘూర్ణించియు చప్పుడు చేసియు తమ సంతోషమును వెల్లడించినవి. అంతట సభాపతి యిట్లని విన్నవించెను:—

ఆర్యులారా! మిత్రులారా! ఈ దినమున జరుగబోవు చున్న యీ మహాసభకు నన్నగ్రాసనాధిపతిగా మీ రం కైకకంఠ్యముగా గోరి అత్యంతగౌరవము నాకు జేసినందులకు మీ కందఱకు నేను అనేక శిరస్సాష్టాంగదండప్రణామము లాచరించుచున్నాడను. ఇంత గౌరవము నాకు జన్మమధ్యమం దెన్నడును జరుగలేదు. కనుక ఈ గొప్ప గౌరవము నేను బ తికియున్నంతకాలము మఱచిపోజాలను. ఈ గౌరవము కూ నొప్పినవలె నా కుడిడొక్కలో ఎల్లకాలము మొలుగుచుండును. ఈ యగ్రాసనాధిపత్యమునకు నే నెంతమాత్రము తగనివాడ నని యెరుగుదును. నాకంటె వయసులోను జ్ఞానములోను తె లివిలోను తేటలోను మిక్కిలి సమర్థులయిన మహాత్ములీసభ లో ఉండగా ఈ యగ్రాసనాధిపత్యము నావంటి కించిజ్ఞున కే ల యొసగిరో తెలియకున్నది. ఈ మహాపదవికి నేను నిశ్చయ ముగా తగియుండకపోయినను తగుదునని మీరందరు సెలవి చ్చి యిందు కూర్చుండబెట్టినందుకు నా యథాశక్తిగా ఈ మహాభారమును నేను పైన వేసికొని ఈ కార్యనిర్వాహమును దైవసహాయముచేత చక్కగా నిర్వర్తించుటకు కోరుచున్నా ను. ఈ నిర్వాహమునకు కావలసిన ధైర్యము, సామర్థ్యము, బలము, ఉత్సాహము, చాకచక్యము, వాగాడంబరము, కార్య శూరత్వము, నీతిసంపద మొదలగునవన్నియు నాకును సభా

నములకును ప్రతిపాదింపవలె నని భగవంతుని అహోరాత్రము లు ప్రీతినిమిత్తము ప్రార్థించుచున్నాను. ఈ సభయొక్క ము ఖ్యోద్దేశములు మీా కంటెను నాకంటెను బాగుగా తెలిసినప్ప టికిని నావంటి తెలియనివారెవ్వరు కొందరుండురేమో యని మరల చెప్పుచున్నాను. ఈ సభలో పండితోత్తములు యెలుకలు చూరెలుకలు చిట్టెలుకలు పందికొక్కులు సభ్యులుగా చేరవచ్చును. ఇది మొదలు మనము తరచుగా నెల కొకసారియో రెండు నెలల కొకసారియో కలుసుకొని సభలుచేసి మనకుగల సాధక బాధకములు హానివృద్ధులు కష్టసుఖములు చెప్పుకొని తీర్మానములుచేసి ఆ ప్రకారము మన మందరము నడుచుకొనుటకయి తీర్మానము చేయవలెను. ఈ సభయొక్క ముఖ్యోద్దేశములు మనకుండు కష్టములు తొలగించుకొనుటయే. ఆపై అభివృద్ధిపొందుట, మనలో మనము ఐకమత్యము కలిగియుండుట. ఒకరు కొఱికిన చుట్ట నువేఱొకరు కొరకగూడదు. ఒకరు దొంగిలించుకొనివచ్చిన రొట్టెముక్క మరియొకరు పీకుకొనగూడదు. ఒకరు త్రవ్వుకొన్న కన్నములో వారి సెలవులేక మఱొకరు దూరగూడదు. స్థాలీపులాకన్యాయముగా చెప్పినానుగాని యింకను ననేక ధర్మము లున్నవి. మనలో మన మైకమత్యముగా నున్నపక్షమున ఘాతుకుడయినను మనల జేరి చూడలేడు. ప్రపంచములో మన జాతివంటి గొప్పజాతి

లేదు. మన ఔన్నత్యము మన కీర్తి వేదములలో పురాణ
ములలో వాల్మీకి వ్యాసుడు మొదలయిన మహర్షులంపరు
కొనియాడినారు. కపాలము చేతబుచ్చుకొని సాములు నగలు
గా ధరించి తోలు కట్టుకొని బూడిద పూసుకొని వల్లకాటిలో
కాపుర మున్న సాక్షాత్ పరమేశ్వరుడయిన పరశివునియొక్క
జ్యేష్ఠకుమారుడైన మ॥ రా॥ శ్రీ మత్ విఘ్నేశ్వరునకు మన
కులపెద్ద వాహనము. ఇటువంటి గౌరవము ప్రపంచములో
మనకు తక్క ఏజాతికి గలదు? మన ఔన్నత్యము మనము
తెలిసికొనజాలక పాడగుచున్నాము. మనము పృథివి పుట్టిన
ప్పటినుంచి యున్నాము. మనలను మనము పొగడుకొనగూడ
దుకాని మన పూర్వనాగరికత తెలివితేటలు వాచామగోచర
ము. కాబట్టి మన మన్ని విధముల వృద్ధిబొంది మన పూర్వు
లయొక్క సంతతివారమని మన గొప్పతనముచేత తెలియచే
యవలయును. ఈ సభయొక్క మొదటితీర్మానము నామిత్రు
లయిన బుంగమొగము బొండెలుకగారు కదుపుదురు.

అప్పుడు బుంగమొగము బొండెలుకగారు లేచి యిట్ల
నిరి. ‘ఆర్యులాలా నేను మీయెదుట బెట్టవలసిన తీరుమాన
మిది. దుష్టజంతువులగు పిల్లులవలన మనజాతికంతకు మహాప్ర
ళయము జరుగుచున్నది గనుక అట్టిపిల్లుల బాధను సర్వవిధము

లచేత మూషికజాతి తొలగించుకోవలసినదని యీసభవారు తీర్మానించు చున్నారు. మూషిక కులరత్నములారా! ఈపై తీర్మానమును కదుపవలసిన మహాభాగ్యము నాకుపట్టినది. ఇటువంటి అదృష్టము నాకు పట్టినందుకు నేనెంతో కృతజ్ఞుడను. ఈ తీరుమానమును గురించి బుద్ధిమంతులగు మీతో నేను విశేషముగా జెప్పనక్కరలేదు. ఇది మిక్కిలి ముఖ్యమైన తీరుమానము. మిక్కిలి ప్రసిద్ధమైన మనజాతి నశించుట నిలుచుట ఈ తీరుమానములోనే యున్నది. "శరీరమాద్యం ఖలుధర్మసాధనమ్" అను నార్యోక్తినిబట్టి మనదేహ సంరక్షణము ముందు చేసుకొనవలెను. శ్రీ మహాగణపతికి వాహనములయిన మనమెక్కడ! దొంగ చూపులుచూచుచుండుపిల్లి యెక్కడ? ఛీ! దాని చేతనా మనము పట్టుబడవలసినది? చచ్చుపిల్లి. పాడుపిల్లి. దొంగపిల్లి. మాయపిల్లి. దాని మొగము చూచినంతనె మహాపాతకములు వచ్చును. దాని నడకే నాకసహ్యము. దానిచూపె నాకుశోకము. దానిమాటలే నాకు కర్ణకఠోరములు. అటువంటి క్షుద్రజంతువుచేతబడి మృతినొందుటకంటె హీనమయిన పని లేదు. పృథివిలో మనజాతి ఉండవలయునని కోరికయున్న పక్షమున, శరీరముమీద మీకభిమానమున్న పక్షమున మీరందరీతీరుమానము ఏకకంఠ్యముగా నంగీకరింపవలెనని కోరుచున్నాడను.'

తరువాత చిలికికండ్ల చిట్టెలుకగారు వచ్చి ఈతీరుమా
నము బలపరచుచు నిట్లనిరి. «అయ్యా! ఈతీరుమానమును నేను
బలపరచుటకు వచ్చినాను. రాతిగోడలనైన పటపట కొరికి
పిండి చేయుగల మనము మార్జాలము వలన జడియుట సిగ్గులచేటు.
ఇంతకాలము మనము పిల్లులకు లోబడి యున్నందలకే యీ
తలవంపులు భరింపలేకున్నాము. ఒకతూరి గాయపడు యికముం
దు మనము వారికి లోబడియుండగూడదు. ఇందుకు నేను
ఉపన్యసింపవలసిన దేమియులేదు. కనుక నింతటితో విరమిం
చుచున్నాను.

అప్పుడు అగ్రాసనాధిపతిగారు లేచి మహనీయులారా!
ఈతీరుమానమును గురించి మహావిద్వాంసులైన వారిద్దరు న
డు గంభీరముగా శాస్త్రీయముగా యుక్తియుక్తముగా చెప్పవల
సినదంతయు చెప్పినారు. ఇది మీకందరకు ఇష్టమేనా? ఇష్టమయి
నవారందరు తమ యంగీకారమును సూచించుటకై చేతులె
త్తి పెట్టవలసినదని కోరుచున్నాను.

అందరు—ఇష్టమె, ఇష్టమె (అనిచేతులెత్తుచున్నారు.)
ఏకగ్రీవముగా యీతీర్మానము జరిగినదని అగ్రాసనాధిపతిగా
రు నిర్ణయించిన 2 వ తీరుమానమును సభవారియెదుట ప్రి
వేశపెట్టవలసినదని పొడుగు మొలకగారిని పిలిచెను. అప్పుడు

పొడుగెలుకగారు లేచి రెండవతీర్మానము నీక్రింది విధముగా జదివిరి. మార్జాలము మనమీదికి వచ్చునపుడు ఆనవాలు తెలియుటకై దాని మెడలో కంచుగంట నొకటి కట్టవలయునని యీతీరుమానము.

ఆర్యులారా! ఈతీరుమానము మిక్కిలి యుపయోగమైనది. పిల్లుల మెడలలో గంటలు కట్టినపక్షమున ఆగంటలు చప్పుడు కాగానే మనముందరము పారిపోవచ్చును. లేదా నాలుగు మూలలుకాచి మనము దానిపై బడి దానిని చంపవచ్చును. అందుచేత దీనివంటి తీర్మాన మింకొకటి లేదు. దీనిని మీరందరంగీకరింపవలయును. ఆయన యుపన్యాసము ముగిసిన తరువాత సన్నయెలుక యొకటి లేచి దానిని బలపరచెను. అగ్రాసనాధిపతిగారు లేచి యాతీర్మాన మందరికిష్టమో లేదో తెలుసుకొనిరి. అందరు తమకిష్టమని యైకకంఠ్యముగా జెప్పిరి. అప్పుడగ్రాసనాధిపతిగారు లేచి పిల్లుల మెడలలో గంటలు కట్టుటకై యొక సబుకమిటీ యుండవలెనని నిశ్చయించి యాకమిటీలో బొండెలుకను, సన్నయెలుకను, పొడుగెలుకను, పొట్టెలుకను ఒకపందికొక్కును సభికులుగా వేసిరి.

బొం——(తనలో)పిల్లిమూతి యెదుటకు వెళ్ళి గంటకటితినా నన్నప్పుడు యది మింగివేయును. (ప్రకాశముగా) అ

యుణ్ణాన్ని నేనీ కమీటీలో నుండుటకు వీలులేదు. నాకు వ్యవహార ములు చాల నున్నవి.

సన్నమెలుక—(తనలో) బ్రతికియుంటె బలుసాకయి న తినవచ్చును. (ప్రకాశముగా) కమిటీ నాకెందుకు నేనూరి కి వెళ్ళవలసిన పనియున్నది. ఇందులో నుండుటకు వీలులేదు.

పొడుగెలుక—నాశరీరములో జబ్బుగానున్నది. నేనిం దులో నుండజాలను.

పొట్టి—నూమనలమ్మ సెలవులేనిదే నేనేపని చేయజా లను. ఊరికి పడిగివచ్చిన తర్వాత యేసంగతి జెప్పెదను.

అగ్రాసన—అగసదికి గలట్లోన పనియుంచునప్పుడీందు లో సభికులుగా నుండువారెవరు.

బొండెలుక—మీరుండండి.

అగ్రా—మీరేయుండ రాదా?

సన్న—మీరేయుండ రాదా!

అగ్రా—నోరు మూయండి.

పొట్టి—మీరు నోరుమూయండి.

అగ్రా—అనతలకి గెంటించెదను.

బొండు—నీ వెవరవు గెంటించుటకు?

పొట్టి—వెనుకకు వెళ్ళి అగ్రాసనాధిపతిగారి తోక కఱచును.

అగ్రా—(పొట్టిమొలకను పీకును)

బొంకు—(పంచెకొక్కు చెవికొరుకును)

అన్నియు—కరచుకొని పీకుకొని సభముగించును.

అప్పుడొక చుంచులేచి సభాసదులారా! సభ అల్లకల్లోల మయిపోయినప్పటికిని మనవిధి మనము చేయకతప్పదు. ఎంతో శ్రమపడి ఈప్రూట గోడలు కొరుకుటమాని ఇక్కడికి విజయంచేసిన అగ్రాసనాధిపతిగారికి మీపక్షమున అనేకవందనములు చేయుచున్నాను. మరియు గోదావరి యొడ్డునయున్న యీవాడవీధి బాగుచేయక మన నివాసము నిమిత్తమును మనము సభలు చేసుకొనుటకును దయదలంచి చిరకాలమునుండి యీలాగుననే యుంచిన మునిసిపల్ కమీషనరులకును వందనములు చేయుచున్నాను. కొత్తకమీషనరులు వచ్చినపక్షమున ఈస్త్రీము స్వాధీనము చేసుకొని బాగుచేసి మనలను లేవగొట్టుదురేమో యని భయమగుచున్నది. గనుక లోకోపకారబుద్ధిగల ఈయధికారులే శాశ్వతముగా నుండునట్లు భగవంతుడనుగ్రహించుగాకయని కోరుచున్నాను.



పాఠశాల పరీక్షాధికారి

(విష్ణుశర్మ, కృష్ణశర్మ ప్రవేశించుచున్నారు.)

కృష్ణ—ఓహో! విష్ణుశర్మ గారా! ఎందాక పోవు చున్నారు?

విష్ణు—సంగ్రామపురము పోవుచున్నాను.

కృష్ణ—ఎందునిమిత్తము. అంత తొందరగా వెళ్ళవల వలసివచ్చినది. తమతో అనేకవిషయములు కుశలప్రసంగము చేయవలెనని కుతూహలము కలదు. వీలుకలుగునా లేదా!

విష్ణు—అయ్యో లేకేమి! తొందరగానే వెళ్ళవలెను. అయితే ప్రియమిత్రుడవు నీవుకలసినప్పుడు కొంతసేపుఇష్టాగోష్ఠి మాట్లాడక నేనెళ్ళిన రేపు నిందవేయవా! అదియునుగాక మన మిద్దరము ఒకేడిపార్టుమెంటులో పనిచేయుచున్నాము గావున ఎవరికి తెలిసిన సంగతులు వారువెల్లడిపర్చుకొని యుండుట మంచిదిగదా!

కృష్ణ—నిజమే. సంగ్రామ పురములో నేమ ఏమిపని కలదు.

విష్ణు—ఈరోజున మా రేంజీ ఉపాధ్యాయులకు సెంట్రల్ క్లాసు జరుగును. అందులో ఒకగు క్రొత్త అంశములును నేర్చుకొనుటకు ప్రతిఉపాధ్యాయుడును తప్పక హాజరు కావలసినదని పెద్దఅధికార్ల ఉత్తర్వులయినవి. అందుచేత పోవుచున్నాను.

కృష్ణ—సరిసరి. ఇంతమాత్రమునకేనా ఈ వేసవికాలములో మట్టమధ్యాహ్నమున పొట్టి మునిగినట్లు అట్టే పరుగెత్తుచున్నావు.

విష్ణు—అదేమి అట్లనుచున్నావు. మీకే బాధ లేదా?

కృష్ణ—నాకేమి వున్నదిగాని మా రేంజీలో అధికారులు స్వయముగా పాఠశాలలకువచ్చి తెలియని సంగతులు నేర్పి వెళ్ళెదరు. వాటి ననుసరించి నడచుకొనుచుందుము. నెలకు ఒకసారి ఈసభ జరుగును. అందుకు అధిపతిగా మా రేంజీ సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరుగారు ఏర్పడి బోధనాపద్ధతులు బోధింతురు. అయితే ఈకాలములో దూరమునుంచి ఎండలోనచ్చుట కష్టమని చల్లనివేళ ఏర్పాటుచేయుదురు. కొంచెము హెచ్చుతగ్గుగా వచ్చినను ఊరుకుందురు. బాబో (గుండెకొట్టుకొని) ఈలాటి ఎండలో అయితే ఇక బ్రతుకెందుకు. చావవలసినదే.

విష్ణు—శహబాష్. ఏమీ! మీఅదృష్టము. మీరణ రంగపురములో నన్ను గూడ పంతులుగా యేర్పాటుచేయిం

చితివా హాయిగా బ్రతుకుదును. ఛీ, ఛీ, ఛీ, మాకు ఈ సం
గ్రామ పురములో ఒక కర్కోటకుడు అధిపతిగా నున్నాడు.
మాసబుఅసిస్టంటుగారు వాడిని ఏర్పాటుచేసినాడు. 'పేనుకు
పెత్తనమిస్తే తలంతా తెగగొరికినదట' అలాగే చంపుతున్నా
డు. ఈమండు వేసంగిలో చచ్చిచెడి అక్కడకు వెళ్ళడమే కాని
ఏమీ క్రొత్తసంగతి అనేముక్కే లేదు. మరచిపోయినాను.
వాడికి క్రొత్తసంగతి అనగా ఏమి తెలుసును. ఆనకట్టకు పూ
ర్వమందు (టయినింగు అయిన పీనుగునకు మామూలు) చూపు
డు (వ్రేలుమీద రూకనుంచి బొటనవ్రేలి గోటితో మీటుచు
న్నట్లు అభినయించుచూ) ఏదీ అని ఊపిరి సలుపనివ్వడు. ఇది
ఏమిపాపమో జీతములా బహుస్వల్పము. మన కుటుంబమా
బహుపెద్ద? వాటితో పోషించుకొనేసరికి తాడు తెగి తప్పేలా
నూతపడుచున్నది. పోనీ అయ్యా! ఆజీతములు అయిన నెలాఖ
రునకు వచ్చునా అంటే మూడు నెలలు గడచిన తరువాత ఒక
నెల జీతము వచ్చుచుండును. ఈలావుంటే వీడికి మామూలు
ఇచ్చేదో మీరే ఆలోచించండి.

కృష్ణ—ఇవ్వకపోతే వీడివల్ల ఏమవుతుంది. ఇదివరలో
కొంచెము కాకపోతే కొంచెము కాగితములు, వ్రాత మొదల
యినవి మనము వీడిద్వారా పంపేవారము. ఇప్పుడు ఏమీ తే

దూ ఆఖరుకు. కలము సిరాబుడ్డి తీసికొని ఒక్క రాత్రి పుస్తెలు, రెండు కాగితములు ఇచ్చినారు. ఇంతే కాగలుప్రసిన పాము.

విష్ణు—హా! హా! హా! (నవ్వుతూ) ఏమిటి. ఏమిటి (ఆశ్చర్యముగా) ఇంకా నేను కన్నులు మూసుకునే యున్నాను. నీవు ఎక్సలెంటు (Excellent) మాటలు చెప్పినావు. నాకు ఈరో-జున తిండి అక్కరలేదు బాబూ. అయితే సర్టిఫికెట్లుకూడా మాన్పించినారా?

కృష్ణ—దానివల్ల నీకేమి బాధయున్నది. వేసవి పాఠశాలకువచ్చి పరీక్షఅంటూ చేసి తరువాత తోచిన రకాలుగాలు వ్రాసిపెడతాడు. అవి ఎవరికి కావాలి. మనకు సరిగాబూంది న రోజల అవి మన నేమిచేయును. అది వక బాధలోవా?

విష్ణు—చాల, చాల, బాధ కాదా! సర్టిఫికెటు ఇస్తే మన తోబాటు తిండి తింటే బాగాయుండును. అలాకాదు. ప్రత్యేకము నేతిపోపులు, వేడినీళ్ళు, తలంట్లు, ధనియాలు, గానప్పడి, మిరియాలచారు, కందిఅప్పడములు ఉప్పుపిండి, సగ్గుబియ్యపు పరవాన్నము, పెండలము చొచ్చిగుమ్మడ తరిగి నేతిలో వేయించినకూర మొదలైనవి కావలసినవని చెప్పకొని తింటాను. లేకపోతే నిప్పులు తొక్కిన కోతివలె గంతులువేసి సర్టిఫికెట్లు జబ్బుగా నున్నదని బుక్కవింటా వ్రాసిపోతాడు. ఈబాధవలన

లేక వ్రాశేవాడు. ఏలాగైనా వ్రాస్తాడని తెగించితిండిపెట్టడమే మానినాను. ఇప్పుడు గంతులు మరింత ఎక్కువయినాయి.

కృష్ణ—అందుచేతనా. ఈయెండలలో వెళ్ళకపోతే నవ్వు కరీకి ఇబ్బంది వస్తుందని పరుగెత్తుచున్నావు.

విష్ణు—యెబ్బే! తాటాకు చప్పుళ్ళకు తోడేళ్ళు బెదురునా! నేనా వీడి డాబులను జడిసేవాడను.

కృష్ణ—మీరేంజీలో చరిత్రి బహుబాగా యున్నదే! మాకే బాధ లేదుగాని మాస్కూలు హెడ్మాస్టరు పూర్వపు ట్రియినింగునాడు అగుటచేత మామూటలు, పాటలు, ఆటలు, తోటలు, గీటులు ఆయనకు పనికిరావట. గుంట బ. స. మ; లు చెప్పవలసినదని అంటాడు. అది పై అధికార్లు నిషేధించినారు. మనము ఆలా చెప్పకూడదు అని అనేసరికి మామీద కక్షపట్టి యేలాగైనా అక్కడనుంచి సాగనంపాలని తల్లక్రిందుగా తపనుచేశాడు కాని సాగలేదు. అంతట నోరుమూసుకొని కుక్కిన పేనువలె పడియున్నాడు.

విష్ణు—మే మందరము తోడిదొంగలమే గనుక మాలోమాకు అంతగా తగులాటము లేదు. వచ్చినను సర్దుకొని యుంటాముకాని సాగనంపాలనే ఆలోచనలు పెట్టుకోము.

కృష్ణ—మంచిది. అలాగే వుండవలెను. సరే కథ బాగానేయున్నది. మీగోల మాకులేదు. మాగోల మీకులేదు.

కాని జీతములు నట్టుకు త్వరగా రాకపోవడము చాలా కష్టము. మీాగేంజీ అంతా ఈలా కాకిగోలవలె నున్నదికాబోలు.

విష్ణు—గోలకాకపోతే మరేమిటి. మూడునెలలకైనా ఒక్కనెల జీతము రాకపోతే గోలకావడము ఆశ్చర్యమా?

కృష్ణ—పాపము బ్రతుకలేక బడిచదువని పెద్దలు అనెదరు. ఇందుకనే కాబోలు.

విష్ణు—సట్టిమాట. అబ్బే! ఆలా అనుట మంచిది కాదు. కంబళిలో తింటితినేటప్పుడు బొచ్చులెక్కపెట్టిన ప్రయోజనమేమున్నది. ఇంతకు ఆఫీసులలో గుడ్డిసజ్జు బయలుదేరినది, లేకపోతే మూడునెలలకు ఒక్కజీతము రాదయ్యా?

కృష్ణ—అవునవును. ప్రొద్దెక్కినది. ఇకపోతున్నా. చాల దూరము పోవలసియున్నది. ఇట్లనే కలుసుకొని నప్పుడు దయయుంచి సమాచారములు తెలుపుము. సెలవు తీసుకొని వెదను.

విష్ణు—దయయుంచును.



కామయ్యపంతులు

[illegible]

(హరిదర్సు, కామయ్యపంతులు ప్రవేశించుచున్నారు.)

హరి—ఏమండీ కామయ్య పంతులుగారు మీరిప్పుడు మకాము ఎక్కడ పెట్టినారు?

కామ—నా మకాము గోదావరిలో పెట్టినాను.

హరి—అదేమి! అంత విసుగుకొంటూ కోపముగా మాట్లాడుచున్నారు! (నవ్వుచూ) గోదావరిలో అంటె స్టీమరు స్టేషనులోనా?

కామ—స్టేషనులో కాదోయి గోవుపాదాల రేవువద్ద ఉత్తరాకుల పాకలోను.

హరి—అయ్యో! అయ్యో! ఇదేమి. ఎంతవిచారకరముగా మాట్లాడినారు? ఏమిటీ, అంత ఉపద్రవము సంభవించినదా? ఇంటివద్ద మనవారు అందరూ కుశలమా?

కామ—(దీనస్వరముతో) ఆ, కుశలమేగాని నాకు గొప్ప నష్టమొకటి సంభవించినది. అందుకొరకు విచారించుచున్నాను. అంతేగాని నీమీద నాకేమి కోపము?

హరి—ఎన్నడునూ మన ఇంటనంట లేని పలుకులు వినవలసివచ్చినవి. ఏదీ ఆసంగతి పూర్తిగా చెప్పు సావకాశ ముగా విందును.

కామ—ఏమీలేదూ! నాకు పూర్వమునుంచి "సాఫ్ సీదా, కూడాయున్ననూ" అనే రెండుమాటలు మాటల సం దర్భములలో రావడము అభ్యాసమైనది. ఆసంగతి కుర్రవెధ వలు కనిపెట్టి నేను కనిపించడము తరువాయిగా 'కూడాయు న్ననూ' అని యనుట ప్రారంభించినారు. అప్పుడు వీళ్ళను కొంచెము బెదరించినాను. అందుపైన మాటన మరింత ఎక్కు వగా పిలుట ఆరంభించినారు. 'ఓహో శృతితప్పి రాగానికి పడ్డది,' అని గ్రహించి ఆ మాట రానివ్వకుండా మాటలాడు టకు ప్రారంభించే సరికి "సాఫ్‌సీదాగా' అనేమాట ఎక్కువ యినది. దీనిని కూడాయున్ననూ పలుకకుండవలెనని ప్రయ త్నించినానుగాని నా తరము నా అబ్బతరము కాలేదు. ఈసరి కి దేశములో మూడు వంతులు ఈమాటలనుగూర్చి వెల్లడైన ది. ఇప్పుడు పెద్దవాళ్ళు కూడాయున్ననూ నన్ను చూచినప్పు డు అనడము ప్రారంభించినారు. సిగ్గుచేత సాఫ్‌సీదాగా చచ్చి పోతున్నాను. పై గాగ్రామంలోపోట్లాటలుకూడాయున్ననూ ఎక్కు వయినవి. రాత్రింబవళ్ళు ఇదే మనోవ్యాధి. దీనికే

మైన సాఫ్‌సీదాగా ప్రతిక్రియ నీవు ఆలోచించవలసినదని కో రుతాను.

హరి—అదెంత భాగ్యము, ఏగృహస్థునితోనైనా ఈ తీరుగా కల్పించుకొని పోట్లాడినట్లయితే కఱ్ఱకాల్చి వెడచు ట్టూ పెట్టును. అంతట ఈ మనోవ్యాధి పూర్తిగా వదులు ను. ఇదే నాకు తోచిన ప్రతిక్రియ.

కామ—(విసుగుకొనుచు) ఇశ్, ఎప్పుడూ అదే వే ళాకోళ మటోయి. సమయా సమయములు లేవా? (ముఖము చిట్లించి) ఎబ్బే! నీతో అంతా అసిఘాతమే సుమీ!

హరి—ఆ! కాకపోతే ఏమిటి, చిన్నవాడవా చిటిక వాడవా కఱ్ఱకుంకులవలె నీకీ ఉడుకుమోతు తనమెందుకు? అంటే అన్నా రంటావు గాని ఇప్పుడు నీవు నాతో మాట్లా డుతూ అనేక సార్లు 'కూడాయున్ననూ, సాఫ్‌సీదాగా' అన్నా వు. నీవు మానినది ఎక్కడచెప్పు. అంటే కోపముగాని 50 సంవత్సరములువచ్చి, పండ్లు ఊడిన ముసలితాతకు నీ కీము క్కోపితన మెందుకయ్యా?

కామ—ఇదా తుదకు నీవు నాకు చెప్పేది ఆలోచన. బహుబాగాయున్నదే! ఆఖరుకు నీకుకూడా యున్ననూ సా ఫ్‌సీదాగా నన్ను దిట్టుచున్నావూ?

హరి—బాబో నాతోకూడా బూతులాడ తావా ఏమి టి? నా గ్రహచారమువలన నీతో రావలసివచ్చినది. (తనలో) ఇదిఏమి దైవమా మాకు వీడు దాపరించినాడు.

కామ—చాల్లేవోయి నీవు సంగతి సందర్భము లాలో చింపవు. ఏదో శాస్త్రము చెప్పినట్లు "పిల్లికి చెలగాట ఎలుక కు ప్రాణశల్లాటలా గున్నది."

హరి—ఆమాటలన్నీ ఎందుకుగాని నీవు ఒకపనిచేసితి వా నీకు తప్పక ఈబాధ పోవును. ఏమిటా? ఇక్కడనుంచి నీముకాము ఎత్తి బలేరాముస్వామి గుడిదగ్గర పెట్టు. అక్కడ కు ఎవరూ రారు. నీ అధికార్లు వచ్చినపూ రైలుమార్గము ద గ్గిరనే యున్నది. ఆలాచేస్తే బాగా యుంటుంది.

కామ—అయ్యో! ఆలావ్రాసుకొన్నా నయ్యా! వల్ల కాదని పై అధికార్లు వ్రాసినారు. చావనా?

హరి—ఆలాగైతే చప్పున 6 నెలలు సెలవుపెట్టుకొని అందుమీద బదిలీ ప్రయత్నము చేసుకుంటే చాలా వీలుగా నుంటుంది. సాధారణముగా ఇప్పట్లో అర్ధసంవత్సరము సెల వు అకాత్తుగా పెట్టితే ట్రాన్సుఫరు కోసమే గావలయు నని వెంటనే పై అధికార్లు ఆలా చేస్తూ యున్నారు. పోనీ ఆలా చేయుము.

కామ——(వెరిగుడ్) ఓరి పిడుగా! నీకు ఎన్ని ఎత్తులు తె లుసు. రెండు నెలలుమాత్రమే సెలవు పెట్టినాను. దీర్ఘ సెలవు మాత్రము పెట్టలేదు.

హరి——పోనీ ఇప్పుడైతే ఏమి! మరియొక మంచి సల హా ఇచ్చెదను. విను వెంటనే, రు 5 లు తీసుకొనివెళ్ళి డ్రస్సరు గారు చేతిలోపెట్టి జబ్బుగా నున్నట్లు సర్టిఫికేటు పుచ్చుకొని సెలవు ఇంకాస్త పెట్టి అందుమీద సెలవు శాంక్షన్ అయి గి రగిరా, గిరగిరా, తిరుగుతూ మూడోనాటికి వస్తుంది.

కామ—అవును నిజమే గాని ఆయన నన్ను మొన్న టిరోజున కూడాయున్ననూ, అన్నాడు అందుకని పోట్లాడి నాను. వానికి నాకు మాటలులేవు. అదిగాక డబ్బుయెక్కడ తే ను. కన్ను పోడుచుకుందామంటే కానిలేదు. ఏమిచెయ్యను.

హరి——(ఆశ్చర్యముతో) ఓహో, నున్నపిడత లాగు న్నావే! ఎక్కడచూద్దా మన్నా నీకంతా విరోధులేనా? అను భవించు. నేనేమి చెప్పుటకు నామనస్సు తోచకున్నది. అయి తే డబ్బులేదని గోల పెడతావుగాని ఈమధ్య కొత్తకోపులు వేసినావట తెలిసినదిలే!

కామ——(తెల్లబోయి) అదేమిటి బాబూ! "మురిగిన నక్కమీద తాటిపండు పడ్డట్టు" ఏదో కొత్తకోపులు, పాత నేరములు అని ఆరంభించినావు?

హరి—ఆ! ఏమిటేదూ, ప్రిపరమాసములోపల జరుగు
సెంట్రల్ క్లాసులో ఉపాధ్యాయుల కొలువుకు పరీక్షలు చేయు
దునని బెదురుపెట్టి, అవమానము రాకుండా ప్యాసు అయ్యేట
ట్లు చేయుదునని ఉళక్కిమాటలు చెప్పి, మనిషి ఒకటికి రెండు
రూపాయలు చొప్పున కొంచెరిప్పక లాగినావుకదా! అప్పట్లు
ఏమిచేసినావు?

కామ—(వణకుచు) అయ్యాగారో, కొంపముంచినావు
ఇక దిక్కేమిటిరో (రొమ్ము బాదుకొనుచు నేలమీద చతికిల
పడినాడు)

హరి—నీజీవనమునకు నురేమి భయము లేదు. ఏడవ
పకు లే. (చేయిపట్టి లేవనెత్తుచు) నాకు విష్ణుశర్మ చెప్పినాడు.
వాడికి నాకు ప్రాణస్నేహము. వాడితో నేచెప్పి నీ కేమి యి
బ్బందిలేకుండా చేయుట సరికదా? దుఃఖపడకు.

కామ—వాడు యెప్పటికైనా నాకొంప తీస్తాడని భ
యముతోనే యున్నాను. అట్లే తీసినాడు. బాబూ నీ వక్కడ
కనిపించావు. అక్కడకు తప్పకుండా నన్ను తీసుకొనివెళ్ళి మా
యిద్దరకు రాజీపర్చి నాజీవనము నిలుపుదురండీ. నన్ను రక్షింపు
రక్షింపు. (కాళ్ళుపట్టుకొను చున్నాడు)

హరి—ఫరవాలేదు. భయపడకు నేను నిన్ను నెంటతీసుకొని వెళ్ళి విష్ణుశర్మతో చెప్పి మీాయిద్దరకు తగవులాటయు లేకుండా చేసెదను పద, పద.



—పాఠాలధర్మయ్య—



అయ్యా!

నేను భూపాలపట్టణములో నొకపాఠశాలలో నుపాధ్యాయుడుగా నున్నాను. నాపేరు ధర్మయ్యపంతులు. పూర్వము మాయింటిపేరు మరేదో ఉండేదికాని నేను చిన్నప్పటినుండి స్కూలు పిల్లలకు పాఠాలు చెప్పుచుండుటచేత పాఠాల ధర్మయ్యపంతులని లోకులు పన్నుచున్నారు. నేను కూడా పూర్వపింటిపేరు మరచిపోయి పాఠాల ధర్మయ్య యని రిజిష్టరులోను, ప్రామిసరీ నోట్లలోను, దస్తావేజులలోను, వాడుక చేస్తున్నాను. పాఠాలు లోకములో అనేకులు చెప్పుచున్నప్పటికి పాఠాల ధర్మయ్య అనే పేరు నాయందే సార్థకము. ఏలాగంటారేమో జలములో బురద నత్తగుల్లలు నాచు చేపలు మొదలైనవి పు

ట్టుచున్నప్పటికి "జలజము" అనేపేరు తామరపువ్వుకే సార్థక
ము. పాతాల ధర్మయ్య అనే నేను భూపాలపట్టణమువచ్చి వక
సంవత్సరమైనది. రాగానే వొక స్కూలులో పని దొరికినది.
ఇంతకు ముందు నేను సజ్జనగిరములో వొక స్కూలులో స
హాయోపాధ్యాయుడుగా నుండి, జాగ్రత్తగాపనిచేస్తుండగా ఆ
హెడ్‌మాస్టరుకు నాకు సరిపడిందికాదు. అందుచేత అక్కడ
పని మానేసి రంగపట్టణము వెళ్ళితిని. అక్కడొక స్కూలు
లో చేరి పని చేయుచుండగా తక్కిన మేస్టర్లకు నాకు సరిప
డిందికాదు. అందుచేత ఆవూరినుండి బయలుదేరి శంకరపురం
వెళ్ళితిని. శంకరపురంలో యింకోబడిలో చేరి పని చేయుచుం
డగా వూళ్లోవాళ్ళకూ నాకూ మనస్పర్థలు బయనుదేరినవి.
నూరు కాకులలో నొక కోయిలలాగ నేనావూళ్ళో వుండగూ
డదని ఆదుర్మార్గుల విడిచిపెట్టి చిట్టచివర కిక్కడికి వచ్చితిని.
వచ్చినందు కిక్కడకూడా పని దొరకినది. నేను మీకంతరకు
ముఖ్యముగా వ్రాసేదేమంటే:- నేను పిల్లలకు పాఠాలు చె
ప్పడములో అసమానమైన ప్రజ్ఞకలవాడను. నాదగ్గిర జేరిన
పిల్లలు తప్పకుండా పరీక్షలో ప్యాసయి తీరుతారు. మాస్కూ
లులో చదివే పిల్లలైతే మరీ ముఖ్యంగా ప్యాసై తీరుతారు.
నాప్రజ్ఞ సరిగా యీగ్రామములో వారికి తెలియక చదువుని
మిత్తం పిల్లలను నావద్దకు సరిగా పంపటంలేదు. అందుచేత ఈ

విజ్ఞాపనం వ్రాయవలసి వచ్చినది. వెనుక నేను రంగపట్నం లో వుంటూవుండగా నాయింటివద్ద ప్రైవేటు పాఠములు చెప్పి కొనుటకు నాల్గోతరగతి పిల్లలు ఇరవైమంది, మొదటిఫారము వాళ్ళు పదిహేనుగురు, రెండోఫారమువాళ్ళు పన్నెండుగురు, మూడోఫారమువాళ్లు తొమ్మండ్రుగురు, మాయింటికి వచ్చే వాళ్ళు, పొద్దున్న కొంతమంది, సాయంకాలం కొంతమంది వచ్చేటట్టు ఏర్పాటుచేసినాను. మూడోఫారం పిల్లవాడు మూడురూపాయలు, రెండోఫారంవాడు రెండున్నరరూపాయలు, ఒకటోఫారంవాడు రెండురూపాయలు, నాల్గోతరగతివాడు ఒకరూపాయి చొప్పున నాకు జీతమిచ్చునట్లేర్పాటు చేసినాను. ఈపురం వచ్చినప్పటినుంచి నావద్దకు విశేషంగా పిల్లలు రావడంలేదు. నాప్రజ్ఞ తెలియకపోవడంచేతనో లేక తుంటరులైన మాస్టర్లుకొందరు చేతావాతాగాని అపాత్రులు పాఠాలుచెప్ప లేకపోయినప్పటికి మేము బ్రహ్మాండనాయకులము, మేము చెప్ప గలము అని తల్లిదండ్రులను మోసంచేసి, పిల్లలను తీసుకవెళ్ళి పోవడంచేతను, నాకేసి యెవరూ చూడడములేదు. అటువంటి మోసగాండ్రవద్దకు పిల్లలను పంపవద్దు. నేను మీపిల్లలయొక్క క్షేమమే చూచేవాడనుగాని డబ్బుమాత్రమే చూచుకొనేవా డను కాను. పిల్లలను యేప్రకారము పరీక్షు ప్యాసుచేయించా లో నాకు తెలిసినట్లు మరొకరికి తెలియదు. ఆయుపాయ మే

మిటంటారేమో! అది పరమరహస్యము. నేను మేస్టరు నగుట చేత పరీక్షలకాగితములు హెడ్‌మాస్టరుగారు నాకుచూపి స్తారు. నేను చాలా బుద్ధిమంతుడను. ఏకసంతగ్రాహిని గనుక కాగితం చూడగానే ప్రశ్నలన్ని నామనస్సు కెక్కిపోతాయి. వాటినన్నిటిని యేదోవిధంగా కష్టపడి జ్ఞాపకముంచుకొని నా యింటివద్ద ప్రైవేటుగా నావద్ద చదువుకొను పిల్లలందరికి ఆప్ర శ్నల జవాబులు నూరిపోస్తాను, దానితో నాదగ్గిర చదువుకొ న్నవాళ్ళందరు ప్యాసవుతారు. ఇదిగాక పరీక్షసమయములో నాతాలూకు పిల్లలు వ్రాస్తున్నప్పుడు, నేను వాళ్ళదగ్గరకు వెళ్ళి, వాళ్ళు తప్పుమార్గం తొక్కుతుంటె కొన్నికొన్ని సవుజ్ఞలవల్ల తప్పని వాళ్ళకు తెలియచేస్తాను. వీలైనప్పుడు కాగితంముక్కల మీద రెండుమూడు ప్రశ్నలకు జవాబు వ్రాసి వాళ్ళచేతికి స్తాను. అదిన్నిగాక పిల్లలు వ్రాసిన కాగితములు దిద్దుటకై నా వద్దకు వచ్చినప్పుడు నాతాలూకు పిల్లవాళ్ళు అదివరకు వ్రాసి నకాగితములు తీసివేసి, తిరిగి వాళ్ళచేత పరీక్షములకు జవా బులు వ్రాయించి యాకట్టలో పెట్టి బాగా మార్కులు వేస్తాను. నీవొక్కడవు మార్కులు వేస్తే చాలునా? తక్కిన పాఠములలో మార్కులు రావద్దా అందురేమో? నావలెనే ప్రయివేటు ట్యూషనులు చేసే మాస్టర్లు మరికొందరు మాస్కూలులో వుంటారు. వాళకూనాకూ రాజీనామా. మీఆవుకు గడ్డంటే

మీపిల్లవాడికి పాలంటారు. వాళ్ల తాలూకు పిల్లలకు నేను మా
ర్కులు వేయడం, నా తాలూకు పిల్లలకు వాళ్ళు మార్కులు
వేయడం. యిదే రాజీనామా? మీస్కూలులో పిల్లలుగాక
వేరేస్కూళ్ళలో పిల్లలైతే మీ రేలాగు సహాయంచేస్తారని మీ
రునన్నడుగవచ్చును. దానికికూడా వుపాయముంది. ఆస్కూళ్ళ
లోకూడా టీచింగులుచేసే మేస్టర్లుండకపోరు. వాళ్ళకూ నాకూ
రాజీనామా. ఇవిగాక యింకా అనేక వుపాయము లున్నవి.
శతకోటిదరిద్రములకు అనంతకోటి వుపాయములు. మీస్కూ-
లు మేనేజర్లు, మీ హెడ్డుమేస్టర్లు మీఆటలు సాగనిస్తారా అని
మీరందురేమో? హెడ్డుమేస్టరును బుట్టలో బెట్టవచ్చు. ఒక
వేళ అతడు బుట్టలో పడకపోయెనా, కమిటీస్కూళ్లలో కమి
టీలో వొకరిద్దరు మెంబర్లను గట్టిగా పట్టుకొంటె వాళ్లు మా
జోలికి రారు. వాళ్లు మామీద యీగను వాలనియ్యరు. మ్యు
నిసిపల్ స్కూలైతే వొకరిద్దరు కమీషనర్లను గట్టిగా పట్టు
కుంటేసరి. హెడ్డుమాస్టరు యేమీ చేయలేడు. ఆయనమీద
మేమే అధికారము చేయవచ్చును. ఈపై సంగతులన్నీ తెలుసు
కొని మీపిల్లవాళ్ల క్షేమము ఆలోచించుకొని విద్యార్థులను
నావద్దకి పంపించండి! నాలాభము చూచుకొని చెప్పడంలేదు.
మీలాభం నేను విద్యార్థులపాలిటి కల్పవృక్షమును. నాసంగతి
తెలిసిందంటే యిస్కూలు పిల్లలు తియ్యనీటికి చా[illegible]

నావద్దకెక్కుతారు. వచ్చినారా బాగుపడినారన్నమాటె. రాక పోతె చెడిపోతారన్నమాటె.

— అత్త కోడరికము —



(పార్వతీ పరమేశ్వరులు ప్రవేశించుచున్నారు.)

పార్వతి—స్వామీ! ప్రాణికోట్లకు సందేహములు తీర్చుటలో మీయంతవారు లేరు. పూర్వకాలమున మహర్షులకు వేదశాస్త్రములందు సందేహములు తోచగా దక్షిణామూర్తి రూపమెత్తి వారి సందేహముల నివారించినారు. ఇప్పుడు నాకు గొప్ప సందేహ మొకటి గలిగినది. అది దేవరవారు నివారింప వలయును.

పర—పార్వతీ! నేనెరింగినంతవరకు నన్నడిగినవారి సందేహములు తీర్చుచుందును. నీకు బుట్టిన సందేహములు కూడ దీర్చవలయునను కుతూహలము నాకు గలదు. అది యేదో త్వరగా జెప్పు.

పార్వ—స్వామీ! మీరు సర్వజ్ఞులు. మీకు తెలియని హాంశములుండవు. అందుచేతనే మిమ్మడుగుచున్నాను. భూలోకములో అత్తకోడరికము లేనియిల్లు లేదని జెప్పుకొనుచున్నారు. మనుష్యులలో నిటువంటి బాధ లేల యుండవలయును ఇది మనుష్యులలోనే యున్నదా? దేవతలలో గూడనున్నదా? మొట్టమొదట నిది యెవరివద్ద పుట్టినది? ఈసంశయములన్నియు నన్ను చిరకాలమునుండి బాధించుచున్నవి.

పర—పార్వతీ! ఇది గొప్పప్రశ్నయే. అత్తకోడరికపు బాధ ననుభవించినవారికే తెలియునుగాని యితరులకు తెలియదు. నీకత్తగారు లేదుగావున నాబాధారుచి యెట్టిదో యెఱుగవు. పోనీ కోడళ్ళ ముచ్చటలు నీకు తెలియునేమో యనుకొందమన్న నీకుమారులకు వివాహములులేవు. అనుభవజ్ఞానము లేకపోవుటచేత నీకు సంశయముండుట సహజమే. సంశయనివారణము చేయుచున్నాను విను. ఇది మొట్టమొదట దేవతలలోనే పుట్టినది.

పార్వ—ఏమీ. దేవతలలోనే పుట్టినదా? ఇదివర కెప్పుడునేను వినలేదే.

పర—ఇదిగో! ఇప్పుడు విను. దేవతలలో లేకుండ మనుష్యులలోనికి వెళ్లలేదు. బ్రహ్మదేవుడు విష్ణుమూర్తికి కొడుకు

కానుగదా. బ్రహ్మదేవునిభార్య సరస్వతికదా. అందుచేత
లక్ష్మీదేవికి సరస్వతీదేవి కోడలైనది. ఆదిని వారిద్దరికి గొన్ని
కారణములచేత వైరముసంభవించినది. అది మొదలుకొని లో
కములో నత్తకోడరికము బయలుదేరినది.

పార్వ—వారిద్దరికి విరోధములు కలిగిన కారణమేమి?

పర—కావలసినన్ని కారణము లున్నవి. కారణములే
నిది కార్యముజరుగునా? లక్ష్మీదేవి పాలసముద్రిని కూతుర
గుటచేతను, శ్రీమన్నారాయణమూర్తి యొక్క భార్యయగుటచే
తను సకలసంపదలు గలదగుటచేతను పైగా అత్తగా రగుటచే
తను తన కెక్కువగౌరవము కావలయునని కోరుచుండును. సర
స్వతీదేవి సకలవిద్యలు నేర్చికొన్నదగుటచేత చదువుకొన్నదాని
కెక్కువగౌరవ ముండవలయునని యామె పట్టుపట్టెను. నేను
ధనవంతురాలను నాకెక్కువ గౌరవముండవలయునని లక్ష్మీ
దేవి పట్టుపట్టెను. పట్టింపులు క్రమక్రమముగ పెరిగిపోయినవి.
అత్తకు గోడలకు చూపులు మాటలు పోయినవి. సరస్వతీదేవి
తనభర్తనుదీసికొని సత్యలోకమునకువెళ్లి వేరింటికాపురము
పెట్టినది.

పార్వ—దేవతలలో పెద్దలు వారిని కొంచెము సంద
లించలేదా? విష్ణుమూర్తి వివాదము నణచుటకు ప్రయత్నము చే

యలేదా? బ్రహ్మసృష్టికర్తగదా, ఆయనసైన కొంచెమాలో చించలేదా?

పర—బ్రహ్మదేవుని విష్ణుమూర్తిని మందలించగల పెద్ద లెవరున్నారు? అదిగాక ఎవరిభార్యమాటవారికి పథ్యము. లక్ష్మిదేవి మాటయందె విష్ణుమూర్తికి నమ్మకము. ఎవరో పెద్దమీదనెక్కి యానిడ తన్నుచున్నప్పు డాయన యేమిచేయ గలడు? ఇక బ్రహ్మదేవునిమాట చెప్పనేల? ఆయనకు నాలుగు మొగములున్న మాటెగాని యన్ని మొగములు వెఱ్ఱిమొగములె. భార్యనాలుకమీద కూర్చుండునంటే నమ్ము. ఆమె యేలాగునమాట్లాడించిన నాలాగున మాట్లాడును. అదిగాక బ్రహ్మదేవు డన్నింటికి సృష్టికర్తయగుటచేత నర్తకోడరికమునకుగూడ నాయన సృష్టికర్త కావలయునని భార్యను మందలించక ఆవైరము క్రమముగ బెరుగనిచ్చెను.

భార్య—ఇప్పు డావైర మేస్థితిలోనున్నది? పాపము వారికుటుంబములో నైకమత్యము చెడిపోయినది గాబోలు.

పర—వారికుటుంబములోనేగా దైకమత్యము చెడిపోయినది: వారు లోకకుటుంబులుగావున లోకమంతయు చెడిపోయినది.

పార్వ—ఇదియేమియాశ్చర్యము? వీరువీరు తగివ్వలాడి లోకములో నైకమత్యము చెరుపుటయేమి?

పర—వివాదములలోనున్న చమత్కారమెయది. అవలువాళ్ళు హాయిగనుండగ నడిమివాళ్లకు నలుగుడెక్కువాను. లోకములో గొందరు సరస్వతీ దేవినిమాత్రమె పూజించి యామెయనుగ్రహమునకు పాత్రులగుచున్నారు. అటువంటివారిమీద లక్ష్మీదేవికెంతో కోపము. కోడలున్నయింటికి తాను స్వయముగావెళ్లదు సరిగదా, కోడలు నాశ్రయించినవారు తన్ను రమ్మనియెంతబ్రతిమాలినను నెన్నిపూజలుచేసినను నెన్ని మొక్కులు మొక్కినను వారికేసిచూడనైన జూడదు.

పార్వ—సరస్వతి కూడ నట్లేచేయుచున్నదా?

పర—సందేహమేల? ఆయత్తకోడలు కాదా యామె. అత్తగారినాశ్రయించిన లక్ష్మీ ప్రసాదులదగ్గరకు ఈకోడలు వెళ్లదు. సరస్వతీ ప్రసాదులుయింటికామె వెళ్లదు. దీని కుదాహరణములనిమిత్తము వేరె వెదుకుకొననక్కరలేదు. జ్ఞానసంపన్నులైన మునులు వేదాధ్యయనసంపన్నులు, తర్కవ్యాకరణాది శాస్త్రములు చదివిన పండితులు యుదాహరణులై యున్నారు. ప్రభువులు లక్షాధిపతులు కోటీశ్వరులు కన్ను ముక్కు చెవులుగల యుదాహరణులై యున్నారు. సంపన్నులకు చదువులురావు. పండితులకు భాగ్యములురావు.

పార్వ—స్వామీ! మీ రీవిషయము చక్కఁగ సమర్థించినారు గాని కొన్నిచోట్ల ధనవంతులు విద్యావంతులై గనబడుచున్నారు. విద్యావంతులు భాగ్యవంతులై కనబడుచున్నారు. దానికేమి చెప్పెదరు?

పర—చెప్పుట కేమున్నది? ప్రతిసూత్రమునకు మినహాయింపు లుండకపోవు. తల్లికి బిడ్డమీఁద ప్రేమ సహజము కదా. బిడ్డలను చంపిన తల్లులు లేరా? అవిధముగానే సామాన్యసూత్రమునకు విశేషసూత్ర ముండును.

పార్వ—సరే తెలిసినది. లక్ష్మీసరస్వతులే అత్తకోడ టికముతో విర్రవీగుచుండగా లోకులు మనకేమని విజృంభించినారు. సరే సందేహము తీరినది. వెళ్లుదమురండు.

(నిష్క్రమించుచున్నారు.)



-• వరశుల్కము • •-



రంగము 1.

వెంకటారావుగారి చావడి.

(వెంకటారావుగారు, పురోహితుడు భైరవశాస్త్రుల్లు ప్రవేశము.)

భైర.—వెంకట్రావుగారూ! ఆయన వెయ్యిన్నూటప దార్లకంటె నెక్కువ యివ్వలేడట. మీయభిప్రాయ మేమిటి?

వెంక.—పిల్ల సలక్షణముగానున్నది. తెల్లనైనది. కాని మన వెఱ్ఱికుంకను చూచినా, వాళ్ళు యిచ్చుటకు, వప్పుకోరు. వీనిని చూపించకుండా వప్పుకోవాలి. వరదక్షిణ బొత్తిగా తక్కువ. నా తాహతుకు తగినట్టు లేదు. తక్కువదక్షిణకు వప్పు కుంటే అనుమానిస్తారేమోయని భయముగా నున్నది.

భైర.—చూడండి. మీరు బలవంతముగా వప్పుకొన్న ట్టు చెపుతాను కాని మరొకలాగున చెప్పను. మీపిల్లవానికి మంచిసంబంధములు రావు. వానిని చూచినవారందఱు మూతి ముడిచి వెళ్ళిపోవుచున్నారు కదా. ఇంక సంశయమెందుకు?

వెంక.—మీయభిప్రాయ మేమిటి? వాడు బొత్తిగా శుంఠ నుకొన్నారా యేమిటి? వానికి మనస్సులో ఎంతయాలోచన

యున్నదనకొన్నారు. అవులిస్తే, క్రేవులు లెక్కపెడతాడండీ. కాని యెవరినైనా చూస్తేకొంచెము భయము. ఈ కాలపు కుఱ్ఱవాడు కాడండీ. మీరెప్పుడైనా వానిని కదిపి చూచారా?

భైర—ఆ మీరు వేరే చెప్పవలెనా! మీకుఱ్ఱవాని తెలివితేటలు నే నెరుగనూ. ఏమైనాసరే వానికి యింతకంటె మంచిసంబంధములేదు. నే నెన్నివిధాల చెప్పి వారిని వప్పించానో మీకేమైనా తెలియునా? మీపిల్లవాడు చెన్నపట్నంలో చదువుకొనుచున్నాడనియు, అక్కడ బావమరదిగారు సకలవిధముల కనిపెట్టి జాగ్రత్తగా చదువు చెప్పించుచున్నాడనియు జెప్పినాను.

వేంక—ఏమిటి. ఎంతకథ చెప్పినారు. కాని ముందు ముందు సంబంధము కలిసినతరువాత మనవాని తెలివితేటలు కనిపెట్టలేక పైచూపులను చూచి వెర్రివాడని అంటారేమో అని సంశయించుచున్నాను.

భైర—వారు తరువాత ఏమనుకుంటే నేమి మన కుఱ్ఱవానికి పెండ్లి అవుతుంది. మన తాహాతుకు తగినట్లు కట్నమువస్తుంది. అంతేచాలు.

వెంక—నాతాహాతుకు వెయ్యిన్నూటపదార్లా, ఎవ్వరైనా వింటే నవ్వరటయ్యా.

భైర—చూడండి అల్లా అనకండి. అప్పుడే పదిగంటలు కావచ్చినది. పదకొండున్నరకు వర్జము. కావున వెంటనే వెళ్ళి నిశ్చయము చేసికొనుటకు తీసికొనివస్తాను. ఆలస్యమైతే వారికి యెవరైనా చెప్పి చెడగొడతారు.

వెంక—అయితే వెంటనే వెళ్ళండి. చూడండి కొంచెము బెట్టుసరిగానే మాట్లాడండి. కుర్రవాడు లేడనే చెప్పండి. మళ్లీ పొరబడతారేమో.

భైర—చిత్తము. నేను వెళ్లివస్తాను. ఈలోపుగా అన్నీ సిద్ధముచేయండి. (అని పోవుచు తనలో) ఈయన ధర్మమా యని నాయింట్లో నాలుగువందలు పడతాయి. ఇది మంచిసంబంధమని వెంకట్రావుగారు నాలుగువందలు యిస్తామన్నారు గదా. ఆప్రకారం పుచ్చుకుతీరుతాను. ఇంక పెండ్లికూతురు వారివద్ద నేమైనా దొరికే యెతు చూడాలి.

(అని నిష్క్రమించును.)



వరశుల్కము

2 రంగము.

రామారావుగారి యిల్లు.

(భైరవశాస్త్రి ప్రవేశము.)

రామా—శాస్త్రిల్లుగారూ! నమస్కారము.

భై—దీర్ఘాయుష్మ్యమస్తు. కల్యాణపరంపరావాప్తిరస్తు.

రామా—దయచెయ్యండి. విశేషాలు. వారొప్పుకొన్నట్టే నా సంశయ మేమైనా యున్నదా!

భైర—ఏమిటో సాధారణముగా వప్పుకుంటారూ బాబూ. తిరగలేక నా యెముకలు చూర్ణమయితేనేగాని వారి సంబంధము మీకు సాధారణంగా దొరుకుతుందా! వారు వరదక్షిణ బొత్తిగా తక్కువంటున్నారండీ.

రామా—లాంచనాలు కాకని చెప్పినారా?

భైర—ఆ చెప్పినాను. వెంకట్రావుగారు లాంచెము వప్పుకున్నారు కాని ఆవిడ సంశయిస్తూ నేయుండండి. వరదక్షిణ బొత్తిగా తక్కువనిన్ని బంధువులంతా ఆక్షేపిస్తారనిన్ని అంటూయున్నది.

రామా—చూడండి శ్రీమపతి ఆవిడనుకూడ నప్పిం
చి యీ సంబంధము కుదర్చండి. చాలా గొప్పసంస్థానం పో
నియ్యవద్దు. కాని శాస్త్రిల్లుగారూ! కుక్షవాడు కాంచనం మే
ధకుడని చెపుతారేమి?

భైర—అబ్బెబ్బే. అది కిట్టనివాళ్ళు చెప్పేమాటలు.
ఆయన డబ్బుకలవాడని యీ యూళ్ళోవారు ఆయనను
చూస్తే ఓర్చలేరు సరిగదా ఆయనతో నుంటానని నన్ను
చూచినా వాళ్ళకు కిట్టదు. మీతో యెవరు చెప్పినారో కాని
అది అబద్ధము. కాని మీరు ఏమైనా కొంచెము యెక్కువ
యిస్తే కుదురుతుంది.

రామా—చూడండి. మీరు కష్టపడి యీ ముహూర్తా
నికి కుదర్చండి. నేను పిల్లలు కలవాడను పిల్ల సుఖపడుతుంది
కదాయని యీ సంబంధమునకు వస్తున్నాను. నీకితో తూగ
లేను. కర్చు చాలా అవుతుంది. కట్నానికి 10 రెట్లు కర్చు
తప్పదు. మీరు కుదిర్చితిరా మిమ్మలిని తప్పక సంతోష
పెడతాను.

భై—చిత్తము. మీ సెలవునకు బద్ధుడనే. చాలా పే
దవాడిని బాబూ నన్ను సంతోషపెట్టినదే పుణ్యం. మీ అ
మ్మాయిగారు సుఖముగా కాపురము చేయుచుండగా నేను
సంతోషించాలని యున్నది. కాని డబ్బు శాశ్వతమా. వెంక

టాప్రిపుగారు సోమా టంటే వెనకతీయరు. నేను తప్పకుండా యీా సంబంధము కుదురుస్తాను. మీారు మధ్యాహ్నము మూడు గంటలకు మేము కబురంపించగానే రండి. తప్పక కుదురుస్తాను. కాని తమరు నాకుగృహదానం చేయించాలి.

రామా—అంతపని నామీాద పెట్టకండి. ఏదో నాకు తోచినది-మీారుసంతోషించండి.(అనిరెండువందలుయిచ్చును.)

భైర—(నోట్లు చూచి) చిత్తము. తమ దయకు సంతోషించినాను. కబురు రాగానే తప్పక రావలెను. నేను సెలపుపుచ్చుకుంటాను. (అని నిష్క్రమించును.)

—• వరశుల్కము •—

3 రంగము.

(వెంకటాప్రిపుగారి యిల్లు,భైరవశాస్త్రి ప్రవేశము.)

వెంక—(తనలో) మన భైరవశాస్త్రిగారింకను రాలేదు. నిశ్చయము చేయునో లేదో. ఈసంబంధమైనా చెడకుండా నిశ్చయము చేయవలెను. ఈతరుణము తప్పితే మంచిసంబంధములు దొరకవు. ఇదిగో యెవరో వచ్చుచున్నారు. (అని చూచి) భైరవశాస్త్రుల్లుగారా? దయచెయ్యండి.

భైర—చిత్తము. అంతా సిద్ధముచేసినాను. అబ్బా గొప్పవారితో మాటలాడుట కష్టమండి. మాటలలో మహానే

ర్పరులు. ఈవేళ 4 గంటలకు మీాకు బండి పంపించండి వారు వచ్చి నిశ్చయము చేసుకొంటారు. అప్పుడే పదకొండు గంటలు కావచ్చినది. నేను భోజనమునకు వెళ్లెదను.

వెంక—ఎందుకు యిక్కడే భోజనము చేయండి. సంగతులు మాట్లాడుకొనుచు భుజింపవచ్చును. మొత్తంమీాద మీారుసాధారణులు కారు. ఏదో కుదిర్చారు. మీాకష్టము మరువలేను లెండి. లోపలకు వెళదాము.

(అని నిష్క్రమింతురు.)

అపూర్వస్వార్థత్యాగి.

(అప్పుడొక యడవిలో భీమయ్య ప్రవేశించును.)

భీమ—(తనలో) ఏమనుష్యుడైనను దాను తలచుకొన్న పని చేయలేనప్పుడు జీవించకూడదు. తలచుకొన్నపని చేయకలిగిన సంకల్పసిద్ధు లెంతయదృష్టవంతులోగదా! నాకోరిక నెరవేర్చుకొనుటకై యీాయడవిలో నీచెట్టుక్రింద కూర్చుండెదను. నాయదృష్టము బాగుండి నన్నే పెద్దపులియైన వేసుకొని పోగూడదా? అంతభాగ్యము నాకెప్పుడైన పట్టునా? ఇప్పుడు రెండు

జాములరాత్రి యైనదిగదా? తెల్లవారెనులోపుగ నాకోరిక నెర
వేరినచ్చును. ఇదియే పెద్దపులులు నీళ్లుత్రాగుటకు వెళ్లుదారి
(అనికూర్చుండును.)

(అప్పుడు ఉమాపతి రమాపతి యను నిద్దరుమనుష్యులు
ప్రవేశింతురు.)

ఉమా—(మెల్లగా) ఒరేరమాపతీ! ఈయడవియెంత
సేపటికి దాటుదుమో కాని నాప్రాణాలు పిచపిచమనుచు
న్నవి. ఇది పెద్దపులులు నీళ్ళు త్రాగుటకు వెళ్ళునట్టి వేళ.
సైగా దొంగ లుండవచ్చును. మన లాంతరు దీపంలో చము
రు అయిపోవునది. కొట్టసేపటిలో ఆరిపోవును. ఎవడువచ్చి
బుఱ్ఱ బద్దలుకొట్టునో యని భయముగా నున్నది.

రమా—భయములేదు రావోయి! అడివి చాలామట్టు
కు దాటినాము. ఊరు కోశెడు దూరములో నున్నది.

ఉమా—అవునోయి. ఎవడో చెట్టుకిింద కూర్చున్నా
డు. నా గుండెలు ఝల్లు మనుచున్నవి. నే నడుగైనా నడవ
లేను. బాబూ! మనగతి యేమిటి? వీడు మన బుఱ్ఱ పగుల
గొట్టకుండా యుండేదే నాచేతి మురుగులు చెవుల తమ్మెట్లు
మన దగ్గరనున్న కొంపపడదలుసామానులు రొక్కము వీనికి
ముందుగానే యిచ్చివేద్దాము.

రమా—పిచ్చిముండావాడా నోరుమూసికొని ,యూ
రుకో. వా డెవడో యెందుకు కూర్చున్నాడో తెలియకుండా
నే ముందుగానే తీసుకొనివెళ్ళి యిస్తానంటావేమిటి? నీ కేమీ
భయములేదు. నీవు నా వెనకనుండు. వాడు బుఱ్ఱపగులకొ
డితే ముందు నాబుఱ్ఱే పగులకొడతాడు.

ఉమా—నాయనా. నాయనా! నామాట విను. పెద్ద
ముండావాడిని. అరవయి యేండ్లప్పుడు పెండ్లి చేసుకొన్నాను.
పెండ్లాము పదునారేండ్ల కఱ్ఱపిల్ల. నట్టడవిలో దిక్కులేని చోట
చావనియ్యకు బాబూ! ఈ యుపకారము చేయి. నీమేలు మ
రవను. కొడుకు పుడితే నీ పేరు పెట్టుకొంటాను.

రమా—భయములేదు నోరుమూసుకొనియూరుకో

(అని మెల్లగా లాగుకొనివచ్చును.)

ఉమా—(వెక్కివెక్కి యేడ్చుచు పీనుగువలె వెనుక
వచ్చును.)

భీమ—(తనలో) ఎవరో వీళ్ళిద్దరు వచ్చుచున్నారు.
వీళ్ళకు కనబడకుండ నీ చెట్టు చాటున నక్కెదను.

ఉమా—(చెవిలో) చెట్టుచాటున నక్కుచున్నాడు
రోయిబాబూ. చచ్చాము. చచ్చాము.

రమా—(మెల్లగా) నోరు ముయ్యరా దిక్కుమాలిః వాడా. నీవు నాకు బొక్కిసాలో కొరకంచులాగు బయలుదేః నావు. (అని భీమయ్య సమీపమునకువెళ్ళి) ఏమోయి యెః రవునీవు? ఈ యర్ధరాత్రివేళ ఒంటరిగా నిక్క డెందుకు కూ ర్చున్నావు?

భీమ—(గడగడ వణకి భయముచే నేలచతికిలబడును.

రమా—ఏమయ్యా! మాటాడవు నీ వెవరవు?

భీమ—(తనలో) ఈ యవకతవక ముండావాడికి న జోలెందుకు? నేను మాటలాడను. వీడేమిచేస్తాడో చూస్తాను

రమా—ఏమోయి మనిషీ! నిన్నే చెట్టుచాటున నక్కి మాటాడవేమి?

ఉమా—(తనలో) ఆ మాటాడుతాడు. మన బుఱ పగులగొట్టి అప్పుడు మాటాడుతాడు. మనయాయువులు మ ట్టమయినవి.

భీమ—(వీడు పీక్కుతిని వదలిపెట్టడము లేదు. ఏమని వీడికి జవాబు చెప్పను?

రమా—నీవు మూగవాడవా, ముచ్చువా, దొంగవా! ఎన్నిసారులు పలుకరించినా పలుకవేమి?

భీమ—బాబూ నాజోలి మీకెందుకూ! మీదారిని మీరు వెళ్ళండి. నా కర్మమేదో నే ననుభవిస్తాను.

రమా—ఆకర్మ మేమిటో మాకు కొంచెము చెప్ప రాదా?

భీమ—ఎవడికర్మమున కెవడుకర్తలు మీకు నాగొడ వెందుకు?

ఉమా—(తనలో) వీడు దొంగకానట్టున్నాడు. దొంగయితే పయినిబడి తన్ని దోచుకోడా!

రమా—ఓయీ యిది పెద్దపులు లుండేస్థలముకాదా నిన్నే పెద్దపులైనా మింగిపోదా? ఇంకు ఒంటరిగా యెందుకు కూర్చున్నావు?

భీమ—ఏ పెద్దపులులైనా మింగవలెనని కూర్చున్నాను అంతభాగ్యల నాకు పట్టుతుందా!

రమా—అయ్యయ్యో! నాయనా ఎంత పాపముమాట. నీవు మిక్కిలి పసమవాడవు. నీవంత యాత్మహత్య చేసుకోవలసిన యవుసరమేమి వచ్చినది? నీకువచ్చిన బాధయేమిటో నాకు చెప్పు.

ఉమా—(తనలో) బ్రతుకుజీవుడా వీడు దొంగకాడు పెండ్లాముమీదనో బిడ్డలమీదనో కోపమువచ్చి చావవలచుకొని వచ్చినాడు. అదృష్టవంతుడనే.

భీమ—నాబాధ దేవుడు తొలగించవలెను కాని మీకు తొలగించలేరు.

రమా——చేతనయినంత వరకు నేనుకూడా ప్రయత్న చేస్తాను చెప్పు.

భీమ——మీరు నన్ను బలవంత పెట్టుచున్నారు కావున చెప్పుచున్నాను వినండి. ఈ చేరువనున్న గ్రామమే మాకా పురము. ఈ గ్రామములో నున్నవా రందరును దుర్మార్గులు.

రమా——అయ్యయ్యో! ఊరిలోవారు దుర్మార్గులని మీరు ఆత్మహత్య చేసుకొందురా? ఎంత వెఱ్ఱివాడవయ్యా పాపము.

భీమ——నాకథతుదముట్ట వినండి. ఆదుర్మార్గులను చంపవలెనని యున్నది. కాని నాచేతగాదు. అందుచేత నేనిప్పుడే పెద్దపులినోటిలోనైనా పడి చచ్చిపోవుదును. మనుష్యరక్తము చవిచూచిన పెద్దపులులు తిరిగి మనుష్యులనేకాని తినవు. నా రక్తము త్రాగిన పెద్దపులులు తిరిగి మనుష్యరక్తము కొరకు వెదకి వెదకి ఊరిమీదబడి ఊరిలోనున్న జనులందరిని క్రమక్రమముగా చంపివేయును. అప్పుడు నాకసితీరును. చచ్చియైనను శత్రువులను సాధించవలెను, గనుక నేను చచ్చి సాధించెదను. ఇది నాసంకల్పము.

ఉమా——ఆరి నీయమ్మకడుపుకాలా నీవెంతవాడవురా?

రమా——నాయనా నేనేమో యనుకొని జాలిపడితిని. నీ వపూర్వ స్వార్థత్యాగివి. నీచరిత్రము ముందర రావణా

కుంభకర్ణనరకాసురతారకాసురుల చరిత్రలెఱుంగకున్న పసితవాడవు. నీవు మనుష్యాహారమాత్రమున మహాసంహారివి. ఛీ! నీ ముఖమును జూడగూడదు.

(అని అలిగి పోవుచున్నాడు.)



—తృతీయ ప్రవేశము—

(అనవేమరాజు, ఆయనవెంట సభాసదులును నొకకవియు ప్రవేశించుచున్నారు.)

కవి—(రాజుంజూచి) శ్లో॥ అనవేమమహీపాల! స్వస్తిస్తు తవబాహవే, ఆహవే రిపుదోర్దండ చంద్రమండలరాహవే॥

రాజు—అయ్యా! మీరాశీర్వాదమునకు మెచ్చితి మీకేమి కావలయును?

కవి—అనవేమమహారాజుగారి యనుగ్రహమును కావలయును.

రాజు—అట్టియనుగ్రహమునకు నేను పాత్రుఁడను! మీకు వేయిరూపాయల నిచ్చుచున్నాను. పుచ్చుకొనుడు.

కవి—రాజేంద్రా! పండితపారిజాతము కవిభోజుఁడనని ప్రసిద్ధిగాంచిన మీవంటి రాజశేఖరుని యనుగ్రహము నాపై గలిగినందులకు నే మిక్కిలి సంతోషించుచున్నాను. మీరునా కిచ్చిన బహుమానము గొప్పదేయయినను మీరాజధానిఁ జేరు టకు జేసినతరువాత నిక్కడ బసచేసినందులకు బత్తెఖర్చుల క్రింద నాకు వేయిరూపాయలయినవి. కాబట్టి మీరిచ్చిన సొ మ్ము బత్తెఖర్చులక్రింద సరిపోయినది.

రాజు—ఓకవీశ్వరా! అలాగునా అటులయిన మఱియొ క వేయిరూపాయల నిచ్చెద బుచ్చుకొనుము.

కవి—ఈసొమ్ము నేను తిరిగి నాపట్టణము పోవుటకు బ త్తెఖర్చులక్రింద సరిపోవును. దీనితో రానుపోను బత్తెఖర్చులు గిట్టును. అంతకంటె నే లాభములేదు.

రాజు—అయ్యో! అంతబొత్తిగా లాభము లేనిపక్షము న నేను మఱియొక వేయిరూపాయలిచ్చెదను. మూఁడువేలు తీ సికొనుడు.

కవి—రాజా! నేను నాలుగువేలు మీకిచ్చియుండఁగా మీరు మూఁడు వేలు మాత్రమే నాకిచ్చుట న్యాయమా?

రాజు—మీరు నాలుగువే లునాకెప్పుడిచ్చినారు? మీరు ంటలు నాకు చిత్రముగా నున్నవే!

కవి—రాజా! దేవరవారు మరచిపోయిరి. నేనొక క్షణము క్రిందటనే నాల్గు వేలిచ్చితిని. యెట్లంటిరేని నేనిప్పుడు చదివిన శ్లోకములో "వే" యను నక్షరములు నాలుగుగలవు. అవే నాలుగు వేలు.

రాజు—(నవ్వి) కవీశ్వరా! మీచమత్కృతికి గడుమెచ్చితిని. నాలుగువేల రూపాయలను మీకిచ్చుచున్నాను సంతోషముతో గ్రహింపుము.

కవి—రాజా! మాదిమాకిచ్చుట మడిమాన్యములిచ్చుటయయినది. దిగంత విశ్రాంతకీర్తులగు దేవరవారికిది సముచితముగాదు.

రాజు—ఏమి! మాదిమాకిచ్చుటమడిమాన్యములిచ్చుటా? అట్లైన మీ కేమనెదరు?

కవి—అనుట కేమున్నది? దేవరవారి చిత్తము.

రాజు—అట్లైన నయిదువేలరూపాయలిచ్చుచున్నాను ఇక మారుమాటాడక వెళ్ళుము.

కవి—నేనసలే యారువేలనియోగిని. ఆరువేల నియోగికైదు వేలిచ్చుట పాడిగాదు.

రాజు—ఓహో! మరల నిదియొక యాటంకము వచ్చినదిగదా! మఱల ఆరువేల రూపాయలిచ్చితి. దీసికొనుడు

కవి—దేవరవారి సంస్థానము వచ్చినందుకు ఆరువేల నిరుద్యోగికి నాకు వేలిచ్చిరి. ఇందువలన మా కులగోత్రములు మాత్రము నిల్పితిరి. అంతకంటె నాకధికమేమియు నివ్వలేదు.

రాజు—అధికమేమియు నియ్యలేదా! అట్లనుట మాక పరీక్ష. అట్లయిన నేడువేల రూపాయలు దీసికొనుడు.

కవి—(చెవులుమూసికొని) శివశివ! ఏను అనుశబ్దము దేవరవారి నోట నుచ్చరింపనగునా. అసంఖ్యయు, అశబ్దము [illegible] పెట్టవద్దు.

రాజు—నిజము నిజము అట్లయిన తొమ్మిదివేల రూపాయలిచ్చుచున్నాను. దీనితో మీకు దారిద్ర్య విచ్ఛేదమగును. రెండవమాట చెప్పక దీసికొనుడు.

కవి—దేవా! యిదే స్వీకరించుచున్నాను. నాలుగు సముద్రముల మధ్యనున్న భూమినంతయు ధారపోసినను యాశ దీరదు. ఇందుతో తృప్తి పొందు నేజో మెనను. పిల్లలు కలవాడను. పేదవాడ నగుటచేత చమత్కార వచనరచనల నేరసి మహారసికులగు మిమ్ము మెప్పించి దారిద్ర్య విచ్ఛిన్నమగునట్లు ధనము గ్రహించుకొని పోవుచున్నాను. దురాశాపాతకుండనియు బండవాడనియు మీరు నన్ను దలంపవలదు.

రాజు—కవులయొక్కయు పండితులయొక్కయు చమత్కార వచనరచనలు నాకు మిక్కిలి హృదయంగములు. అందుచేత మీమాటలు మాకు సంతోషము కలిగించినవికాని కోపము కలిగించలేదు. రసపూరితములైన మీమాటలు మాకిచ్చి మావద్దనున్న సొమ్ము మీరు క్రయమునకు దీసికొనుడు. ఇది శ్లాఘాపాత్రము.

కవి జయము జయము మహారాజా! నేను సెలవుపుచ్చుకొనియెదను.

క. కవితాకన్యకు సలుగురు
కవి జనకుఁడు భట్టుదాది గణుతింపంగా
నవరసరసికుఁడు పెనిమిటి
అవివేకిని తోడబుట్టువనవేమ నృపా॥



వైదిక విలాపము

(గణపతిశాస్త్రి కామశాస్త్రి ప్రవేశించుచున్నారు.)

గణ—నాయనా కామశాస్త్రీ! నా రోజులు బాగు న్నవికావు నారోజులన్నమాట నేమిఁటి మన వైదికంలో పుట్టినవా ళ్ళందరకు రోజులు బాగులేవని చెప్పవచ్చును. నాకా సంగతి తలచుకొన్నప్పుడల్ల కడుపులో పెద్దబెంగ బయలుదే రుతుంది. తిన్న అన్నం వంటపట్టడంలేదు. రాత్రి సరిగా నిద్రపట్టదు.

కామ—గణపతితాతగారూ! మీ కేవిషయమై బెంగపట్టినది. అసంగతియేమిటో చెప్పకుండా విచారిస్తారేమి? అచ్చ వైదీకమంటే యిదేకాబోలు.

గణ—ఏమని చెప్పనోయి నాయనా! నానోట్లోమన్నుపడే కాలం వచ్చింది. ఇంతకూ తోకచుక్క, సప్తగ్రహకూటంవచ్చిన సంవత్సరం ఊరికే పోతుందా? ఓసి తోకచుక్కా! నీ కడుపుకాలా యెంతపని చేశావే! ఇంతకు నాగ్రహచారం బాగులేదు ఒకరి ననేదేమిటి?

కామ—తాతగారూ! మీ ప్రసంగం చూస్తే మీకు

వెఱ్ఱో పిచ్చో అనుకుంటారు. ముక్కు మూలంలేని యేడ్పు యేడిస్తే నవ్వుతారు. సంగతేమిటో చెప్పండి?

గణ—నాయనా నీవు యెరుగవు. అయితే చెప్తాతా విను. మా యింట్లో పదు తరములనుండి షోడశకర్మలు చేయించే సాంప్రదాయ మున్నది(మాతండ్రి) దర్భాసనపు తాళ్ళు పుచ్చుకొని వీపు చిట్లగొట్టి స్మార్తకంముక్కలు నాకు గట్టిగా చెప్పివేశాడు. వివాహోపనయనములేమి శ్రార్ధములేమి నేను చేయించినంత జల్దీగా ఎవరూ చేయించలేరు. యీవృత్తిచేత నా పెళ్ళాం బిడ్డలు హాయిగా దైన్యం లేకుండా జీవిస్తూన్నారు. ఆహాహా! నాయింటినిండా పీటలేకదా, యిల్లల్లా చెంబులే కదా, బియ్యం కూనలతో నిలవగదా, గోదానములవల్ల నిత్యం రెండావులు పాడిగదా. చీరలకు అంగవస్త్రాలకు సైనుగుడ్డలకు లెఖ్ఖ లేదుగదా. రెండామడల లోపుగా కర్మ నావలె చేయించేవారు లేకపోవడంచేత నాపని మరీమరీ బాగున్నది. నేటికాలానికి దీని కంతకు విచ్ఛిత్తు వచ్చినది కాబోలు. (అని యేడ్చుచున్నాడు.)

కామ—తాతగారూ! మీ యేడ్పుచూడగా నాకు ప్రాణం విసుగొస్తున్నది. మీ ఐశ్వర్యమునకు యిప్పుడు విచ్ఛిత్తు ఎందుకువచ్చినది?

గణ—నాకు వచ్చిన ఆపద చెప్తాను విను. నేను చిన్న ప్పటినుండి నియోగుల యిండ్లలో పౌరోహిత్యములు చేసికొని జీవించుచున్నాను. యికమీద నియోగులు స్మార్తము నే ర్చుకొని షోడశకర్మాధికారులై వైదికవృత్తి నవలంబింతురని అంతా చెప్పుకుంటున్నారు. ఇది నిజమైతే నానోట్లో కర క్కాయే కదా! ఇక నా మొఖ మెవరు చూస్తారు. ఇదిగాక నియ్యోగులు మంత్రములు చెప్పుటకు బ్రాహ్మణార్థములు చేయుటకు వాళ్ళ వాళ్ళనే పిలుచుకొందురు గాని మనవాళ్ళ ను పిలవరట. యిది నిజమయితే నా కొంప కూలిపోతుంది. నాకు చిట్టెను ఉప్పు దొంకిరమ.

కామ—పోనీ, నియ్యోగు లిళ్ళల్లో మీకేమి ఫార క్కపోతే వైదికుల ఆశ్రమాలు సంపాదించుకొనరాదా?

గణ—ఓయి వెర్రివాడా! వైదికులలో చాలమంద నావలె షోడశ కర్మాధికారు లున్నారు. నాచేత కర్మలు చే యించుకునేవా రెవ్వరు? జోగిజోగి రాసుకుంటే బూడిద రాలి నట్టుంటుంది.

కామ—అయితే మీ అభిప్రాయం వైదికుల కికమీ ద వృత్తులు చెడిపోతాయి అనేనా?

గణ—నిస్సందేహముగా నాప్రాణాలు ప్రాణాలలో లేవు.

కామ—గణపతిశాస్త్రిల్లుగారూ ఈ విషయమై మీారు ఆట్టే ఆలోచించకండి. ఈవిషయములో నేను గనిక సమాధానం చెప్పి మీాకు బ్రిదుకు తెరువు మరొకటి ఏర్పాటు చేయగలను. ఆవృత్తివల్ల మీాకిప్పటికంటె యెక్కువ రాబడి వచ్చును.

గణ—నాయనా ఆవృత్తి యేమిటో త్వరగా చెప్పు. ఈ వృత్తి వదలుకొని పందరాళ్లే అందులో పడతాను.

కామ—నియోగులు స్మార్తతము వేసము వదలుకొనుటకు ప్రారంభించగానే, వైదికులు ఇంగ్లీషుచదువు ప్రారంభించండి. నియోగులు పౌరోహిత్యము లారంభించగానే వైదికులు కరణీకములకై ప్రయత్నము లారంభించండి. నియోగులు మీసము తీయించుకొనగానే వైదికులు పెంచుకోండి. వారు దర్భలు చేత్తో పుచ్చుకోగానే మీారు కలములు చేత్తో పుచ్చుకోండి. వారు పంచాంగములు చేతబట్టినతోడనే మీారు పత్రములు దస్తావేజులు చేతబట్టండి. మీా వైదికవృత్తి వారు పుచ్చుకున్నప్పుడు వారి లౌకికవృత్తి మనము పుచ్చుకొంటే మన జీవనం చక్కగా జరుగుతుంది.

గణ—నాయనా మంచిపని చెప్పినావు.గాని నాకొడుకులకు ఇంగ్లీషుచదువు వస్తుందా? పది పదునాలుగుతరముల

నుండి మంత్రములు అలవాటయిన నోళ్ళకు ఇంగ్లీషుముక్కలు స్వేచ్ఛంగా వస్తాయీ?

కామ — రాకేమి? ఏమయాంతు పురుషాంతరములనుండి లౌక్యవృత్తివల్ల జీవించేవారికి వేదశాస్త్రములు నోటపట్టుతున్నాయో లేవా? ఆలాగే మనకున్నూను.

గణ — మంచి ఆలోచన చెప్పినావు. రేపటినుంచి మా పిల్లలను ఇస్కూలికే పంపిస్తాను. కాని జాతివారిభాష చదువుకోవడం శిష్టసాంప్రదాయం కాదేమో యని భయమేస్తున్నది.

కామ — అలాంటి సందేహం మీరు వుంచుకోవలసిన పనిలేదు. ఏమంటే లౌక్యులు వారిశిష్ట సాంప్రదాయములు వదలి క్రొత్తపద్ధతిలో దిగినారు. వారు వేదకర్మలు స్వయంగా చేసుకోవడమే శిష్టసాంప్రదాయంగాని ఒకరి యింట్లో చేయించుట శిష్టాచారంగాదు. వారొక విధమైన క్రొత్తపుంత తొక్కినారు గనుక మీరు గూడ క్రొత్తపుంత త్రొక్కండి. నేటి కాలానికి మన శని వదలిపోయి లౌక్యులమీద పడిపోతుందని సంతోషించండి. వందలకొలది యేళ్ళనుండి పొత్తర్లమూటలు మోసిమోసి బుజాలు శిరస్సులు వీపులు కాయలుకాచినవి. దర్భలు పట్టిపట్టి చేతులరిగిపోయినవి మంత్రాలు చెప్పిచెప్పి నోరు కాయకాసినది. యీకలియుగంలో వైదికుల మొగము

లమీాద వర్ఛస్సు పోయి ప్రీతకళలు దిగినవి. ఇవి అన్ని పూర్ణ కు ఎప్పుడైనా వదలిపోవునా యని చూస్తూయున్నాను. నేటి కాలానికి ంబవన్నీ పుచ్చుకుంటూమని యెవరో వకరు వచ్చిన ప్పుడు సంతోషపూర్వకముగా యిచ్చి వారి కోరిక తీర్చడమే మనపని. అంతేగాని బెంగపెట్టుకొని చావవద్దు. ఇకమీాద నా సం హాయిగా కోట్లుకమీాజులు వేసుకొని తెల్లనిచలువ మడత లు కట్టుకొని జరీ శాలగుడ్డలు చుట్టుకొని నీమాాజామా వేసుకొ ని నీటుగా గోటుగా కచ్చేరీలకు వెళ్ళుతూ వేళపట్టుకు 10 గం టలకు హాయిగా భోజనము చేస్తూయుందాము. కాబట్టి మీరు విచారించక మీావాళ్ళకు ఇంగ్లీషు చెప్పించండి.

గణ—శబాష్. బాగా చెప్పినావు నీవు అపరసృష్టి చే సే విశ్వామిత్రుడవు. నీ ఆలోచన పసందుగానున్నది. లౌకికు లను వైదికులను, వైదికులను లౌకికులను చేయగలవాడవు. చిన్నవాడవయినా నీవు చెప్పే ఆలోచన బాగున్నది. నీవు చె ప్పినట్లే నడుస్తాను.

(అని యిద్దరు నిష్క్రమించుచున్నారు.)



—అమ్మకమున కొక యిల్లు—

గృహము లద్దెకు కావలసినవారు యీసమయమును జారగొట్టుకొనవద్దు. ఈ పట్టణమునందంతట కంచుకాగడాలు చేసి వెదకినను యిటువంటి గృహము దొరకదు. ఈ యిల్లు హైరోడ్డుమీద లేదు గనుక నిరంతరము వచ్చుచు బోవుచు బండ్లరాపిడిదుమ్ము లోపలపడదు. చక్కని మారుమూల సందులో నుండుటచేత విశేష జనసమ్మర్థముగాని, బండ్లరాటుగాని, పశువులబాధగాని యిందులో కాపురమున్నవారికి కలుగదు. పెరటిగుమ్మములోనున్న మ్యూనిసిపల్ కుండిలో నీయింటివారును పొరుగువారును పడవేయునట్టి యెంగిలియాకుల నిమిత్తమై పోటీలుపడి దంతాదంతిని, నఖానఖిని, హోరాహోరీగ యుద్ధములు చేయునట్టి కుక్కల సందడి తప్ప విశేషమైన యితర సందడి యుండదు. నిర్మలముగను, నిశ్శబ్దముగను కాపురముచేయగోరువారికి, జపతపములు తీరికగ చేసుకొనువారికి వితంతువులు మొదలగువారికి జ్ఞానోపదేశము చేసెడువారికి, యెప్పుడైన దొంగవస్తువులుకొని రహస్యముగ కరిగించుకొన దలంచువారికి, అప్పుడప్పుడు చాటుగ తప్పుపత్రములను నోట్లను సృష్టిచేయదలచువారికి నీయిల్లు వారివారి రహస్యముల కాపాడి యెంతో యుపకారిగనుండును. ఈయింటికి దొంగల

భయము లేదు. ఎందుకనగా తెల్లవార్లు విసుగువిరామములేకుం డా తెలిచినసోరు ముయ్యకుండా కుక్కలు గోడలమీాద నిలచి యు, ఇండ్లపై పచారుచేసియు మొఱుగుచుండును. అందు చేత వీధిలోనికి దొంగలురారు సరికదా యింటిలోనివారికి బండ నిద్రలేకుండ సెల్లప్పుడు మెలకువయే యుండును. సాధా రణముగ నీ యింటిలోనివారి రహస్యములు పైకి తెలియవు. ఏలయనగా ఘరాణామనుష్యు లీసందులోనికి రారు. ఎందుకు రారనగా తెల్లగుడ్డలు వేసికొనిన మనుష్యుల నెన్నడు చూచి యుండకపోవుటచేత ఆవీధికుక్కలన్నియు విపరీత వేషముగల వారనుకొని వారిపైబడును. అదిగాక వీధియనుగులను, గో డలను చిరకాలమునుంటి యాశ్రయించుకొన్న యీగలు మొ దలుగునవి అమాంతముగ నా మనుష్యులమీాదపడి చుట్టుకొ నును ఈబాధల నేదోయొక విధముగ నా పెద్దమనుష్యులు భరించినను వారి తాత తిరిగివచ్చినను, వారియబ్బ తిరిగివచ్చి నను ఆ కంపుగాలిమాత్రము సహించి దరికి రాలేదు. వర్షకా లములో మోకాలులోతు రొంపియుండును.

ఇల్లు మిక్కిలి దిట్టముగను, కుదిమట్టముగను, విశేష మెత్తుగాకుండగను, మిక్కిలి పొట్టిగాకుండగను, విస్తారము భారిగాకుండగను, చిన్నదిగాకుండగను, బంగాళాపంపిణిగాకుం డగను, నాలుగిళ్ళ భవంతి గాకుండగను, బారుమనునట్లు పెద్ద

పొడ్డి లేకుండగను, మరీచిన్నదిగాకుండగను, యెంతో చిత్రి
ముగ, శృంగారముగ, హాయిగనుండును. దీపము లారిపోయి
విస్తళ్ళెగిరిపోవునట్లు హోరునగాలివచ్చు పెద్దకిటికీలు లేవుగాని
మొత్తముమీద జానెడుయెత్తుకు మించకుండా; బెత్తెడెత్తుకు
తగ్గకుండా కిటికీలుమాత్రి మున్నవి. ఈయింటిలోనికి భార్యా
భర్తగ కుటుంబమువారు హాయిగ నూపిరి పీల్చుకొనుటకు చా
లినగాలి వచ్చుటకే యూటంక మున్నట్లు కనపడదని తోస్తుం
దని చెప్పగలము. వేసవికాలములో నీయింటిలోనికి వాయు
వుదేవుడు వచ్చినను చెమటభయముచేత 2, 3 విసనకర్రిలు
తెచ్చుకొనవలసినదే. రెండు జాములవేళ సూర్యుడా
యింట దూరినను చీకటిచే కన్ను కనబడక దీపము
తెచ్చుకోవలసిందే. శీతకాలములో ఆయింటిగదిలో అగ్ని
హోత్రుడు ప్రివేశించినను, ఇవకచేతను, తేమచేతను అతడు
కూడ చలిబాధపడి గడగడ వణకి చలిమంట వేసుకొనవలసిన
దే. ఇల్లు దొంగలకేగాక దోమలకుగూడ దూరుట కశక్యము
గనుండును. లోపలిదోమలు పైకి వచ్చుటకును పైదోమలు
లోపలికి వెళ్ళుటకును వీలులేదు. ఎందుచేతననగా లోపలివే
క్రిక్కిరిసి స్థలముచాలక యిబ్బంది పడుచుండుటచేత పైదో
మలకు లోపలికి వచ్చుటకు వీలుండదు. ఒకవేళ చొరవచేసి
ప్రివేశించినను యీనాటి రైలుపెట్టెలలో నెక్కు మనుష్యుల

వలెనే నానాబాధలుపడి త్వరగా ఆస్థలమువదలి పైకిబోవలసి
నదే. గచ్చుచేసినపక్షమున పెద్దలు పిల్లలు జారిపడుదురను భ
యముచేత ఆపాటుపని చేయించలేము. ఇంటిలోని స్త్రీపురుషు
లు పాటుపడు స్వభావముగలవారై మధ్యాహ్నము మొదలు
సాయంకాలమువరకు కన్నములు పూడ్చుకొని గోడలు మెత్తు
కొని బాగుచేసికొనుచున్న పక్షమున యిల్లు కొన్నాళ్ళపాటు
గట్టిగా నుండవచ్చును. దొడ్డిలో నొకటి రెండు చిన్న యిండ్లు
గలవు. వాటికి కొంతసొమ్ము ఖర్చుపెట్టి గోడలు పెట్టించు
కొని, కప్పువేయించుకొన్న పక్షమున అవి చిరకాలముపయో
గపడును. దొడ్డిలో నూయికలదుగాని, దానికి సరిపడిన పొడు
గుచాంతాళ్ళు బజారులో దొరకనందునను, ఒకవేళ సకృత్తము
గ దొరకినను చాదెడు నీళ్లయిన పైకిలాగగల బలశాలులు
మాయింట్లో లేనందునను మావాళ్ళు గోదావరినీళ్లె తెచ్చు
కొనుచున్నారు. యింట్లో యెవరిమీదనైన కోపముచేత ఆత్మ
హత్య చేసుకొనదలచిన స్త్రీలకు అర్ధరాత్రివేళ నొంటిగా గో
దావరికి పరుగెత్త పనిలేకుండ ఇంటిలోనే యీనూతిలోదిగి
హాయిగా సుఖించవచ్చును. నుయ్యి లోతగుటచేత నీరు జేరుట
కు 10 నిమిషములు బట్టినను ప్రాణముపోవుటకు మాత్రము
దానిలో సగము కాలమైన అక్కరలేదు. ఈయింటి ధర
రు 12000 లు స్థలము దొడ్డిగలసి 72 గజములుకలదు. ప్రస్తు

తములో ధరరానియెడల యిల్లు అద్దె కీయుబడును. అద్దెకు పుచ్చుకొన్నవారు యీకింది షరతుల కొప్పుకొని రిజిస్టరు అద్దెచీటి వ్రాసియిచ్చి 5 యేళ్ల అద్దె ధరావతుయిచ్చి, వారున్నకాలములో యిల్లు పాడగునెడల బాగుచేయించుకొరకు రు500మధ్యవర్తులయొద్ద బాకీనుగాయిచ్చిప్రవేశింపవలయును.

షరతులు.

2 పడిపోయిన గోడలు వారే కట్టించుకొనవలెను. 2 ఇంటితడిక పెంకు మరమ్మతులన్నియు వారే భరించవలెను. 3 యింటికిమాత్రమెన్నడు వెల్లవేయించకూడదు. వక వేళ వేయించే యెడల ఆఖర్చు మేముభరియించము. 4 ఈయింట్లో అద్దెకున్న వారెవరు యింటిలో చచ్చిపోగూడదు.అనగా ప్రాణావసానకాలమందు వీధులోనే పెట్టవలెను. 5 ఈషరతుమీరి యింట్లో చావనిచ్చినపక్షమున నక్షత్రము మంచిదిగాక ఇల్లు విడిచిపెట్టే రోజులకు రెట్టింపు అద్దె ముదరాయిచ్చి యింటిలో మరల ప్రవేశించేటప్పుడు యెలుకల కన్నములన్ని వారేపూడ్చవలెను. 6 దొడ్డిలోని చిక్కిలింతకాయి తోటకూర, మొదలగు కూరలు అద్దెకున్నవారు ముట్టుకోగూడదు. ఫలవృక్షముల అనుభవము మాదేగాని మీది కాదు. అద్దె నెల 1కి రు 35 లు కావలసినవారు యీదిగువఅడ్రెస్సుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

ఆకల అంబయ్యగారు, కుక్కలసందు, రోగాలపురం.

—• కుటుంబ కలహము •—

(నారద-తుంబురులు ప్రవేశించుచున్నారు.)

తుంబు—నారదమునీంద్రా! నమస్కారము.

నార—ఓహో! తుంబురుడా. నీవెక్కడనుండివచ్చుచున్నావు?

తుంబు—నేనావైకుంఠము నుండి వచ్చుచున్నాను. మీరెక్కడనుండిరాక.

నార—నేను కైలాసము నుండి వచ్చుచున్నాను.

తుంబు—కైలాసపు విశేషములేమి? సాంబమూర్తివారు బాగున్నారా! గణపతిపాపముండ్రముక్కలు కడుపునిండతినుచున్నాడా? నందికిగడ్డి చక్కగాదొరకుచున్నదా?

నార—అందఱు బాగున్నారు కాని సాంబమూర్తివారికే పాపము గొప్ప చిక్కులు సంభవించుచున్నవి.

తుంబు—సాంబమూర్తివారికే ఏమి చిక్కులేమికథ? అయ్యో! పెద్దవారు. పురాణపురుషుడు.

నార—పెద్దవారైననేమి? పురాణపురుషుడైననేమి లోకారాధ్యుడైననేమి? కాలము వచ్చినపుడు సంభవించవలసిన చిక్కులు సంభవింపకమానవు.

తుంబు—ఏమిచిక్కులు సంభవించినవి చెప్పవయ్యా.

నార — చెప్పుచున్నాను వినుము. ఆయనకీమధ్య గొప్పగం డము గడచినది.

తుంబు — ఏమిగండము? అగ్నిగండమా, జలగండమా?

నార — అగ్నిగండముకాదు. జలగండముకాదు. విష గండము.

తుంబు — ఇదేమిటయ్యా? విషగండమే? ఆయనకె వ్వరైన విషముపెట్టిరాయేమి? భార్యపెట్టినదా బిడ్డలుపెట్టినా రా? సేవకులుపెట్టినారా లేక యాయన గొప్పతనముచూచి యోర్వలేక యింద్రాదిదేవత లేమైనపాడుపనిచేసియుందురా?

నార — ఎవ్వరుపెట్టలేదు. ఆయనంతటఆయనే మింగి నాడు.

తుంబు — అయితే జరుగవలసినపనియంతా జరిగినదా యేమిటి? పోయినారా?

నార — పోలేదు. ఆపార్వతీదేవి మెడలోనిమంగళసూ త్రమునీమాముచేత చావలేక బ్రతికియున్నాడు.

తుంబు — ఆవిడ త్రాటి ఒలిమిచేతగాని ఆయనబలి మియేమీ లేదందువా?

నార — అల్లాగనుకోవలసిందేమరి.

తుంబు — ఎప్పుడయ్యా యీపనిజరిగినది? ఆయన కీవి షమెక్కడదొరికినది?

నార — ఈమధ్య దేవతలు రాక్షసులు పాలసముద్రము అమృతము నిమిత్తము తఱచినారు అప్పుడు హాలాహలవిష ముబయలు దేరినది.

తుంబు — ఇదటయ్యా నీవుచెప్పవలసినమాట ఆయన యాత్మహత్యచేసుకొనదలచి విషముత్రాగినాడా ? లోకోపకా రార్థము విషముద్రాగినాడు. హాలాహలవిషము బయలుదేరి లోకమును మ్రింగుచుండగా దానిని నివారించవలసినదని దేవ తలుప్రార్థించిరి. అప్పుడాయన దయాళువై యావిషమును ముద్దచేసి కంఠములో బెట్టుకొన్నాడట. ఈకథనునేను వైకుం ఠములోనున్నపుడు చెప్పుకొనుచుండగా విన్నాను. ఈకథనం తామార్చి ఆయన విషముత్రాగినట్లు నీవుచిత్రముగా చెప్పు చున్నావేమిటి ?

నార — నీవు మాయామర్మ మెరుగని వెఱ్ఱివాడవు. గొప్పవాడు తెలివితక్కువపని చేసినప్పుడు అది మరియొకందు కు చేసినాడని లోకోపకారము చేసినాడని సద్దిచెప్పుట యభి మానముగలవా రందరికి స్వభావము. సాంబమూర్తి వారు కుటుంబకలహముచేత ప్రాణముమీద రోతపుట్టి చావవలెనని ఆలోచించుకొనుచుండగా నంతలో దేవతలువచ్చి హాలాహల విషము మ్రింగవలసినదని ప్రార్థించిరి. అయినరిమ్మజాయి దేనాకోరిక దీర్చికొను సమయమని దేవతే లడుగుటయే తడవు

గా గబగబవెళ్ళి అయింతే విషము నోట్లో వేసికొన్నాడు. అ
యితే బండవాడుగనుక మొండిప్రాణముగనుక మెల్లాగో బ్ర
తికినాడు గాని మరొకడైతే యీపాటికి దినవారములు వెళ్ళి
పోయియుండును.

తుంబు—ఏమిటీ! లోకములో నిజము పైకిరాదు.
ఆత్మహత్య చేసికొనుటకు ఆయన ప్రయత్నముచేయగా లో
కోపకారార్థమని దేవతలు పాటినారా? సరే ఇది మిడతంభో
ట్లుశకునము లాగు సరిపోయింది. సరేకాని ఆకుటుంబకలహ
మెట్టిదయ్యా? పంచుకొనుట కీయుసకా స్థితిలేదు. అన్నదమ్ము
లేరు. కాపురము వల్లకాటిలోకమా. కపాలమేకాని కంచమై
నా లేదుకదా తిండికి. పులితోలేకాని కట్టుకొనుటకు గుడ్డలే
దుకదా. వెంద్రుకలు జడలుకట్టుకొనిపోవలసినదేకాని ఒక్క
నాడైన చమురు రాసి దువ్విన పాపమున పోలేదు
కదా. పాములేకాని పట్టుమని పదినగలులేవుకదా. ఇటువం
టిని భాగ్యమునకు కుటుంబకలహము లెక్కునచ్చునని నాకు సం
దేహము.

నార—ఓయి వెఱ్ఱివాడా! కలహమునకు భాగ్యమేనా
కారణము? అనేక కారణము లుంటవి.

తుంబు—ఆకారణము లేమో తెలియజెప్పు.

నార——విను కుమారస్వామికి, విఘ్నేశ్వరునికి పడదు. షష్టాష్టకముపోరు వారిద్దరికి.

తుంబు——ఎందుకు కానికారణము? అన్నదమ్ములభాగములకాయేమి?

నార——భాగముల కాస్తి యేమి యుంచినారు. ఇద్దరికి చేరయొక కపాలము దొరకకపోవునాయేమి?

తుంబు——అట్లయిన దెబ్బలాట యెందుకు?

నార——కుమారస్వామికి ఆరుతలలు పండ్రెండుకన్నులున్నవి. విఘ్నేశ్వరుడు కుమారస్వామి కన్నులను ఒకటి, రెండు, మూడు అని లెక్కపెట్టినాడట. కుమారస్వామి కోపగించి తల్లితో చెప్పినాడట. ఆమె విఘ్నేశ్వరుని బిలిచి యడిగినది. అడిగినపు డతడు 'అమ్మా! నాతుండము తెనిమిదిజాన లున్నదని జానలుతో కొలిచినాడు. పైగా నాకొక్కటే దంతమని, చెవులు చాటలులా గున్నవని ఆక్షేపణజేసినాడు. నే నుండ్రముక్కలు తినునప్పుడు నన్ను తఱుచుగా వెక్కిరించి దిష్టించుచుండును. ఒకమాఱు నాకు కడుపునొప్పికూడా వచ్చినది. ఇందుచేత నేను వానికన్నులు లెక్కపెట్టినమాటనిజమే,' యని బదులుచెప్పెను. 'ఇదియేమిరా కుమారా' యని పార్వతి యతని నడుగ కుమారస్వామి యిట్లనియె. 'నావాహనమైన నెమలిని వీడు పట్టుకొని బలవంతముగా దానికన్నులు పీకినా

డు. అది మొర్రో, మొర్రోయని యేడ్చినది. అప్పుడు నేను వీనిని వారించితిని. దానితో కోపమువచ్చి యిట్లు చేయుచున్నాడు. ఏమిరా! విఘ్నేశ్వరా యిట్లుచేసితివా యని పార్వతి వాని నడుగ నతడు ‚‚అమ్మా! నాశరీరముమీద నగలుగా పెట్టుకొన్న పాములమీదికి కుమారస్వామి తన వాహనమైన నెమలిని ఉసికొల్పినాడు. అనెమలి నామేనిమీదనున్న పాములను ముక్కుతో పొడిచి గ్రుడ్లుపీకినది. అదియునుగాక నా యెలుకవాహనమును మాటిమాటికి ఆక్షేపణచేయుచుండును. అది కన్నములు త్రవ్వునది! అసహ్యముగా నుండునట! బొరియలలో కాపురముండునట! తనవాహనము రంగురంగులపింఛములుగలిగి చక్కగా నుండునట. ఇతని యాక్షేపణలు నేను పడనుసుమ్మా!'' అని బదులు చెప్పెను.

తుంబు—అంతట పార్వతీదేవి యేమన్నది? సాంబమూర్తివా రేమన్నారు?

నార—పార్వతీదేవి ‚‚నాయనా! మీతగవులు నేను తీర్చలేను. మీనాయనగారితో చెప్పుకొ''మ్మన్నది.

తుంబు—సాంబమూర్తివారు తగవుతీర్చినారా?

నార—సాంబమూర్తివారు కొడుకులమీద ప్రేమచే ఎవరిని యేమనజాల కూరకుండెను. కుటుంబకలహము అన్ని

యిండ్లలో నున్నవి. వాటిని శివుఁడు తీర్చలేఁడు బ్రహ్మతీర్చ లేడు విష్ణు తీర్చలేడు.

తుంబు—అట్లైన సాంబమూర్తి విషయు ద్రాగుటకు దగినకారణములేవో సత్యరముగ జెప్పుము.

నార—చెప్పుచున్నాను వినుము. సాంబమూర్తి వారికి గంగ గౌరి యను నిద్దఱు భార్యలుకలరుగదా.

తుంబు—అవును ఎఱుఁగుదును.

నార—ఇద్దఱి పెండ్లాలమగడిరుకునపడి చచ్చినాడను సామెతవినలేదా ?

తుంబు—సపతులకిద్దఱకు జోరాటమున్నదాయేమి?

నార—లేకపోవునా? ఒకయింటిలో నూరుజుట్లిమడవచ్చునుగాని రెండుకొప్పులిమడవన్నమాట వినలేదానీవు గంగకు గౌరికిని నిరంతరముసవతిపోరు.

తుంబు—ఎందుకాపోయి ఒకతెకైశ్వర్యమిచ్చి రెండవదానికియ్యకపోయెనా.

నార—ఐశ్వర్యముమాటగాదు «గంగనెత్తిమీదనెక్కించుకున్నావు దానియందు నీకెక్కువప్రేమ' యని గౌరి వివాదమాడుచుండును. «గౌరికి సగముశరీరమిచ్చినావు దాని యందు నీకెక్కువప్రేమ' యని గంగచెప్పుచుండును. ఈయిద్దఱుభర్తనుబలువిధముల బాధించుచున్నారు. సాంబమూర్తి

హిమవత్పర్వతముమీదనున్న కైలాసశిఖరము మీదనున్నాడు
గదా కాపురము. అకారణముచేతగంగ భర్తనుజూచిమీరు
పార్వతిపుట్టినయింట నిరంతరము గాపురముండుటచేత మీరు
నేనుకూడ లోకువయైనాము. ఇక్కడనుండి లేచి వెళ్ళుదమురం
డని ప్రోత్సాహముజేయుచుండును. అలివంకవారాత్మబంధువు
లన్నమాట నెఱుంగుదువుగదా. అందుచేత సాంబమూర్తివా
రుకైలాసపర్వతము విడిచిపెట్టరు. ఈవిషయమై గంగకు గౌరికి
కూడ పలుమారు వాగ్వాదము జరుగుచుండును.

తుంబు—సవతుల పోరాట మెక్కువగానే యున్నది.
పాపమాయనకు సుస్థిమితముండదు.

నార—ఆపోరాట మొక్కటియే గాదు. విఘ్నేశ్వరుని
శరీరముమీద పాములాభరణములుగనున్నవి. తండ్రిగారివలె
నేగణపతికూడ యీనగలనిబెట్టుకొన్నాడు. కుమారస్వామి
వాహనమైన నెమలిగణపతి శరీరముమీదనున్న పాములను
బట్టి హింసచేయుచుండును. విఘ్నేశ్వరుడుపలుమారు మొఱ్ఱో
మొఱ్ఱోయని తండ్రితో మొఱ్ఱపెట్టుచుండును. ఆవివాదములు
తీర్చలేకసాంబమూర్తివారు విసుగుకొనుచుందురు. పోనీపాము
నగలు తీసివెయ్యవయ్యాయని నందీశ్వరుడుమొదలగు కైలాస
వాసులు గణపతితో జెప్పుచుందురు. కాని విఘ్నేశ్వరుడామా
టలువినడు. నీనెమలిని జాగ్రత్తపెట్టుకోవయ్యాయని కుమార

స్వామితో జెప్పగా నతడు నానెమలిని నేను జాగ్రత్త పెట్టుకొ
నుచున్నాను. కానిజంతువులకు బుద్ధియుండునాయని ప్రత్యుత్త
రము జెప్పుచుండును. ఇదిగాక పార్వతీదేవిగారియొక్క వాహనము
సింహము విఘ్నేశ్వరుని మొగ మేనుగుమొగము. ఆసింహ
మునకు నీయేనుగకు పడుటలేదు. ఆసింహమును జూచినప్పు
డెల్ల నీయేనుగు పీనుగై నోటమాటలేక యుండును. ఇదిగొప్ప
చిక్కుగానున్నది. ఆసింహము కనబడినప్పు డెప్పుడావలకు బా
రిపోవుదమని విఘ్నేశ్వరుడు తలపెట్టినను ఎలుకవాహనము
వాని నావలకు త్వరగానీడ్చుకొని పోలేదు. సాంబమూర్తి
వారినెత్తిమీదనున్న చంద్రమండలమునకు నుదుటిమీదనున్న
నిప్పు కంటికి నెంతమాత్రము బడుటలేదు. ఇన్ని కారణములు
గలిసియుండుటచేత సాంబమూర్తివారు చావవలెనని విషము
బుచ్చుకొన్నారు. అంతేకాని పరోపకారమునిమిత్తము కాదు.

తుంబు—కటకటా! నాకుమిక్కిలి జాలిగలుగుచున్నది.
ముప్పదిమూడుకోట్ల దేవతలచేత పూజింపబడుచున్న మహా
నుభావుడు కుటుంబకలహముచేత విషముద్రాగవలసి వచ్చె
గదా!

నార—వైకుంఠములో విశేషము లేమిటయ్యా!

తుంబు—విష్ణుమూర్తిగారి యవస్థకూడ నించుమిం
చుగ నీవిధముగనే యున్నది.

నార—అదేమిటదేమిటి? ఆచరిత్రగూడ చెప్పు విన వేడుకగనున్నది.

తుంబు—చెప్పుటకేమున్నది? భార్య లక్ష్మీదేవిగదా, లక్ష్మి చంచలయనియు నిలుకడగ నొకచోట నుండదనియు నీవువినలేదా! భర్తనువిడిచి దేశములవెంట దిరుగుచుండును. ఎక్కడనుగున్నము దిగెడుగున్నము. వెళ్ళినదయ్యా, ఒకచోట నైన నిలుకడగలిగి కొంతకాలముండునా? నిలుకడలేని భార్యతో వేగుటయెంతకష్టమో ఆనారాయణమూర్తి కేయెఱుక. తరువాత విష్ణుమూర్తిగారికుమారుడున్నాడు. ఆహాహా! ఏమికుమారుడండీ. కుమారుని పేరు చెప్పగానె తండ్రి తలవంచుకోవలెను.

నార—మన్మధుడా యేమిటి?

తుంబు—మఱెవరు! ఆయనగారే సుపుత్రాకొంపతీయకురాయను సామెతప్రకారం తండ్రి కప్రతిష్ఠతెచ్చుచున్నాడు. లోకులందఱను బాధించుచున్నాడు. ఇదికాక విష్ణుమూర్తియొక్క నివాసము సముద్రము. ఏవేళప్పుడు పొంగి కొంపదీయునో. పాన్పు త్రాచుబాము. వాహనము గరుత్మంతుడు. పాన్పుపైనున్న పామునకు వాహనమైయున్న గరుత్మంతునకు బడదు. ఏనిద్రపోవుచున్నపుడో యీపామును పీకవచ్చును. ఇందుచేత విష్ణుమూర్తిగారి యవస్థగూడ, ఎంతమాత్రము బాగులేదు.

నార — శివకేశవులు పురాణపురుషులు ప్రాతఃస్మర్తులు పరమమిత్రులు నగుటచేత వారు సమానావస్థలోనే యుండ దగినవారు.

తుంబు — కాని విష్ణుమూర్తివారు విషము మాత్రము త్రాగలేదు.

నార — త్రాగనీ త్రాగకపోనీ కుటుంబకలహ బాధతగ్గలేదుకదా!

తుంబు — అదియెవరికీ తప్పదు. ఇంత మహానుభావులైన వీరికే తప్పనప్పుడు మనుష్యమాత్రులకు తప్పునా?

నార — సరే యీగొడవలు మనకెందుకు మనమిందర లోకమునకు బోవుదమురా

నక్కల కుహాజరు

మహారాజరాజశ్రీ న్యాయమహారణ్యపరిపాలకులైన శ్రీమృగరాజాధిరాజ సకలజంతుసంతాన సంరక్షక ధర్మప్రతిపాదన నిరంతరదీక్షాకలిత బిరుదాంకితులగు శ్రీ పరగండభైరవసింహరాజుగారి దివ్యశ్రీపాదపద్మములసన్నిధికి న్యాయమహారణ్యమందు వసియించుచున్న నక్కలు, గుంటనక్కలు వ్రాయించి దాఖలుచేసికొన్న మహజరువిన్నపములు.

ఇంతకాలము నుండి యేలినవారి ధర్మపరిపాలనచేత తమ యేలుబడిలోనున్నటువంటి యడవులలోగల పొదలలోనో బొరియలలోనో దుబ్బులలోనో, తుప్పలలోనో, డొంకలలోనో, నివాసముల జేసుకొని యథాకాలముగ లభ్యమైనవిధముగా ఆహారము సంపాదించుకొని కాలక్షేపము జేయుచున్నాము. మేమునివసించుచున్న ప్రాంతములకు ఏలినవారు ఒకానొక బలముగల యేనుగును పరిపాలనా విషయమై యధికారిగా నేర్పరతురని వినుచున్నాము. ఇదినిజమైన పక్షమున యీక్రింది సంతకము చేసినమాయందరియొక్క విన్నపములుమా జాతియొక్క విన్నపములే గనుక నవి యేలినవారు చక్కగా ఆలోచించి పరిశీలించి విమర్శించి అటు తరువాత ఆయేర్పాటులు చేయవలయునని మనవిచేయుచున్నామని మనవిచేయుచున్నాము. ఈప్రకారముగా యీక్రింద నుదహరింపబడిన మా కోరిక ప్రకారము ఏర్పాటులు చేయక యేలినవారుచిత్తప్రకారమే యేర్పాటులు చేసియుండిన పక్షమున మాసక్కలజాతికంతకు తగినంత న్యాయము దొరకదేమోయని తోచుచున్నట్లు కనబడవచ్చునేమోయని విజ్ఞాపన జేయువలసివచ్చినందుకువిచారించుచున్నామని తెలియజేయుటకై మిక్కిలి సిగ్గుపడుచున్నామని విజ్ఞాపనపూర్వకముగా ప్రార్థనచేయుచున్నామని మనవిచేయుచున్నాము.

మా ప్రాంతమునకు యేనుగు నధికారిగా జేయనగ్గని మనవి జేయుటకై మిక్కిలి బలమైన హేతువులు వంవలకొలది యున్నవిగాని అందులో ప్రధానమైనవి ముఖ్యమైనవి శ్రేష్టమైనవి యుక్తమైనవి యీక్రింద నుదహరించుచున్నాము.

1. ఏలినవారి పరిపాలనలోనున్న సమస్తజంతువులలోను మాజాతి మిక్కిలి ముఖ్యమైనది. ఎందుకనగా మేముచాల మందియున్నాము.

2. మాకు యుక్తి సమయోచితబుద్ధి టక్కరితనము అవసరమైనపుడు పిక్కబలము విశేషముగా నున్నది.

3. ఏలినవారియెడల మావంటి భక్తిగలిగినటువంటి జాతి యింకొకటి లేదు.

4. ఏనుగు సమయము వచ్చినప్పుడు అనగా పారిపోవలసివచ్చినప్పుడు మావలె విసురుగా పరుగెత్తలేదు.

5. ఏకన్నములోపడితే ఆకన్నములో దాగికొనలేదు. మేము ఏకుళ్లిపోయిన పీనుగునైన దిని పొట్టపోసికొనగలము గాని దానికి వనములోనున్న వృక్షములన్నియు గూడజాలవు. విశేషించి యేనుగు భయంకరముగాను విశేషమైన ఆకారము గలదిగానుగూడ నుండును. దాని తుండమునవ్యాము వేయుచుండును. దాని చెవులు చేటలవలె నుండును. దానిదగ్గరమదము విశేషముగా నుండును. కాబట్టి దుర్వాసన యుండును.

ఇవి యన్నియు నటుండగా అది యేనుగుకాదు పిరికిపీనుగు. ఏలననగా యేలినవారు దానికలలోనికి వచ్చినతోడనే గుండె లుపగిలి చచ్చిపోవును కాబట్టి అది పరిపాలనకు తగదు. ఒడ్డుపొడుగు వేషభాషలు మొదలయినవాటిని మాత్రమే చూచి అధికారి నిర్ణయము చేయుటవలన మావంటి ప్రజలకు నష్టములు కలుగవచ్చునని మనవిచేయ సాహసించినందుల కై క్షమియింపబడవలయునని వినయవిధేయ భయసంభ్రమముల తోబ్రార్థించుచున్నామని మనవిచేయుచున్నాము.

6. ఏలినవారికి ఏలినవారి పూర్వులకును యీక్రింద సంతకముచేసి మేమును మాపూర్వులును సమయము వచ్చిన ప్పుడు ఆపదలు వచ్చినప్పుడు అనేకఆలోచనలుచెప్పి చాలపర కుసహాయము చేసితిమని చెప్పసాహసించినందుకు యేలినవారు మన్నింపవలయును.

7. కాబట్టి మాలోనెవరినైన నొకరిని ఆహారతిపుర రణ్యమునకు సర్వాధికారిగనేర్పరచవలయుననియు అట్లుచేయనిప క్షమున మిక్కిలి యన్యాయము సంభవించుననియు, యేలినవారి పరిపాలనలో అన్యాయమనే శబ్దము పుట్టకూడదనియు ప్రార్థించుచు నింతతో విరమించుచున్నాము.

8. మేము యిందులో వ్రాసినసంగతులన్నియు నిజమ నియు నమ్మినవనియు తెలియచేయుటకై యీక్రింది సాక్షుల సమక్షమున సంతకముచేయుచున్నాము.

సాక్షుల జాబితా.

గండుపిల్లి, బురదపాము, జడలబఱ్ఱె, సివంగి, ఎఱ్ఱతేలు, బోదురుకప్ప, కుందేలు, గొల్లభామ, తొండ, పందికొక్కు, చుంచు, వీరందరిని యేలినవారు యథాశాస్త్రీయముగా తణిఖీలు చేయించి న్యాయము దయచేయించవలయునని తమపాదారవిందములకు వేడుచున్నాము.

ఇట్లు విన్నవించు
విధేయ సేవకులు.

1. గుంటనక్క, 2 కొంటెనక్క, 3 పొడుగునక్క 4 పొట్టినక్క, 5 వెఱ్ఱినక్క, 6 తొఱ్ఱినక్క, 7 పిచ్చినక్క, 8 పుచ్చునక్క.

రక్తాక్షినామసంవత్సర భాద్రపద బహుళ పౌర్ణమీరాహువాసరము.

చక్రుని పాఠశాల

ఈకాలములో బాలురువిశేషముగా జదివి శరీరారోగ్యములు చెడగొట్టుకొని అల్పాయుష్మంతులై తల్లిదండ్రులకును దారపుత్రులకును దూరమైపోవుచున్నారని దేశమునందొక గొప్ప గోల బయలుదేరుచుండుటచేత ఆగోల విని

మేము దయార్ద్రహృదయులముగనుకను దేశాభిమానులము
గనుకను దేశములో నుండునట్టి కుఱ్ఱవాళ్ళు అకాలమృత్యువు
పాలగుట చూడలేక దుఃఖపడుచున్న వారము గనుకను
మాలో మిక్కిలి బుద్ధిమంతులైనవార మందరము గలసి ఉ
పయోగమైన పాఠశాలలను గొన్నిటిని బెట్టుచుంటిమి. బా
లురను బాగుచేయదలచుకొన్న పక్షమున మేము పెట్టదలచు
కొన్న యీ పాఠశాలకే పంపవలయునని మేము కోరుచు
న్నాము. మాపాఠశాలలో బాలుర నుత్సాహపరచి, చదు
వులు చెప్పుదుము. ఈనాటి పాఠశాలలోవలె మాపాఠశాల
లో పిల్లలకు భయముండకపోదు. ఒక్కొక్క పిల్లవానినిమిత్తం
మొక్కొక్క కోదండము ఒక్కొక్క పేపబెత్తము జాగ్రత్తచే
సియుంచినాముగనుక పిల్లలకు గురువులయందు గావలసినంత
భయముండును. వేయేల! పాఠశాలలోనే గాక వీధిలోనైన
ను ఇంటివద్దనైనను కలలోనైనను పిల్లవాడు గురువుగారినిచూ
చినట్లు భయపడి గడగడవడకి మూర్ఛపోవలసినదే. ఈకాలపు
ఇంగ్లీషు బడులలో జదువుకొనుచున్న విద్యార్థులు గురుశు
శ్రూష నెరుగక చెడిపోవుచున్నారు. మాబడిలో గురుశుశ్రూ
షయే ముఖ్యముగా నేర్పరచినాము గనుక పిల్లలు చెడిపోరు.
గురువుగారు పిల్లలనుకుకుట, పిల్లలు గురువుగారి బట్టలనుకుకుట
ప్రతిదినము జరుగుచుండును. ప్రస్తుతము మాపాఠశాలలో నా

కయుపధ్యాయుని వేసినాము. అతడుచాల లోకానుభవము
కలవాడు. అనేకసంగతులు తెలిసినవాడు. ఆయన మొదట కొ
న్నాళ్లు కత్తిపూడి సత్రములోవంటజేసి అక్కడ అన్యాయ
ముగా దొంగతనము నేరము మోపబడి, ఉపవాసము లన్యా
యముగా చెఱసాలకు పంపబడి, అనంతరము ఒంటిమామిడి
సత్రములో గొంతకాలము స్వహస్తముతో నిరంతాన్న దాన
ముచేసి అక్కడనుండి కొన్నికారణములచేత మానుకొనవలసిన
వాడై, పిమ్మట దాసరి వెంకటస్వామి మేళములో చిరకాలము
కృష్ణవేషము వేసి, ప్రస్తుతము పళ్ళూడిపోయినందున వేషము
నకు వీలులేక ఊరికే ఉండుటచేత, మాయూరిపిల్లలు చెడిపో
కుండా బాగుచేయుటకై, ఈయన నుపాధ్యాయునిగా నేర్పరచి
నాము. ఈయనకు విద్యార్థులు జీతమీయనక్కరలేదు. గ్రామ
ములో ఈయనకు వారము లేర్పరచినాము. దేవాలయముకు
మంటపముమీద రాత్రులీయన పడుకొనుట కేర్పాటుచేసి
నాము. శ్రాద్ధాదులలో భోక్తృత్వ వివాహాదులలో సంభావ
నలు ఆయనకు తప్పకుండా ముట్టునట్లు ఏర్పాటు చేసినాము.
వాటితో, యీపంతులుగారి చుట్టపొడుము సెల్లనుండు ఖర్చు
లువెళ్ళగలవు. పెళ్లమునందు పెద్దచేత ఈయన పిల్లలను చచ్చేట
ట్టుకొట్టినాడని విరోధులు కల్పించినారేగాని అనుబద్ధము
గనుక నమ్మ నక్కఱలేదు. ఈ పాఠశాలలో జనుపుగా కి

పిల్లలకు విశ్రాంతిగా కావలసినన్ని శెలవులుండవలెనని మేమీ
క్రమనిశ్చయముగా సెలవులనేర్పాటు చేసినాము. ఎండదెబ్బతగిలి
నపగొట్టి పిల్లలు అపాయమును పొందకుండా వేసవికాలపు
సెలవులు మూడుమాసములు. వానలో తిరిగినపక్షమున పిశు
ంలు మొదలయినవి పడుననియు కాళ్ళు వరుసుకొని పోవుస
నియు నెంచివర్షకాలము సెలవులు మూడునెలల పదిహేనురో
జులును, శీతకాలము సెలవులు నాలుగు మాసములు, అమా
వాస్య, పాడ్యమి చతుర్దశి, పున్నమి, అష్టమి సనములు, అనా
ధ్యాయపు దినములు గనుక అప్పుడు బడియుండదు. శనివా
రాది వారములు తప్పక సెలవుండును. సంవత్సరాది, సంక్రాంతి,
దీపావళి, వినాయకచతుర్దశి, మొదలయిన సమస్త పండుగు
దినములలోను సెలవులుండితీరును. ఇవిగాక పంతులుగారు
సంభావనలకు వెళ్ళునప్పుడును పాత్రలకు దయచేసినప్పుడును
సాక్ష్యము లిచ్చుటకు వెళ్ళునప్పుడును, దస్తావేజులు వ్రాయు
టకు వెళ్లినప్పుడును సంతర్పణభోజనమునకు వెళ్ళి ఆయాసము
చేత పంతులుగారు పండుకొని లేవలేక దొర్లుచున్నప్పుడును
విధిగా శెలవేయుండును. ఈబడిలో విద్యార్థులమెదడు పాడుచే
యునట్టి అనవసరములైన పుస్తకముల చదువుండదు. ఇక్కడి
విద్యలు జీవనాధారములకు వీలుగా నుండును. ఆరోగ్యము
వృద్ధిపొందించును. మనస్సునకు వికాసము కలిగించును. ఆ

విద్యలలో కొన్ని యీ క్రింద నుదహరించుచున్నాము. పిడకలు
వేయుట, క్షౌరము స్వయముగా చేసికొనుట, ఋతకులక్షు
చేయుట, కట్టెపుల్లలు కొట్టుట, పుల్లలమోపులు మోయుట,
చెప్పుల్కుట్టుట, గోడలుదుముకుట, బట్టలుతుకుట, రాత్రులు పగలు
వీధులవెంబడి తిరుగుట, ప్రామిస్సరీనోట్లు వ్రాయుట తప్పుసా
క్ష్యములిచ్చుట, సాక్షులను తయారుచేయుట, కుట్రలుపన్నుట,
వంటచేయుట, నీళ్ళుమోయుట, ఇండ్లునేయుట, వివాహములాడుట,
కొండెములుచెప్పుట. చుట్టలు సిగరెట్లు కాల్చుట, పొడుముపీ
ల్చుట, కారపుకిళ్లీలునమలుట, గంజాయిదమ్ము, మాజుం, హా
ల్వా, నల్లమందు, మద్దతు మొదలయినవి చేయుట, తాముప
యోగించుట, ఇతరులచేత నుపయోగింపజేయుట, డబ్బుపెట్టి
చీట్లపేక, పులిజూదము, జూదము మొదలయినవిఆడుట, నాట
కములలో వేషములువేయుట, ఈవిద్యలలో సంవత్సరమునకు
రెండుసారులుపరీక్షలు ,జరుగును. ఇవి కాగితములమీద జరు
గవు. నోటితోనే జరుగును. ఈపరీక్షలు పంతులుగారే నడుపు
దురు. ఈపరీక్షలో కృతార్థులయినవారు తమతమవృత్తులలో
ప్రవేశించి స్వేచ్ఛగా జీవనము జరుపుకొనవచ్చును. ఈబడిలో
చదువుకొనువారు స్వంతముగా జీవింపవచ్చునుగాని ఒకరిచేతి
క్రింద నౌకరీచేయనక్కరలేదు. కాబట్టి మీమీబిడ్డలను బాగు
చేసికొనదలచుకొన్న పక్షమున నింగ్లీషుపాఠశాలలలోనికి బంపి

తెలిసిపోని శాస్త్రవిద్యలునేర్పి వారి మెదడు శరీరము పాడుచే యక, శరీరారోగ్యము ను వృద్ధిచేయునట్టి మాబడికి బంపుడు. ఇంగ్లీషుబడులలో చదివినపక్షమున వందలకొలది జీతములు తెచ్చుకొననట్టి గొప్పయుద్యోగములలో బ్రవేశింతురన్నమా టేగాని నలువదియేబది యేండ్లకంటె వారు జీవింపరు. మాబ డిలో చదువుకొన్నపక్షమునవారి ఆయుర్దాయము తిన్నగాను న్నపక్షమున నూరేండ్లు జీవింతురు. ఇకసంతకంటె వ్రాయవల సిన అవసరమేమియు లేదు.

ఇట్లు విన్నవించు
లోకవిధేయుడు
నిరక్షరకుక్షి సింధాగావుఅండుకో.,
బండపల్లె.



కలియుగహరిశ్చంద్రుడు

రంగము-మేజస్ట్రీటు కోర్టు.

(మేజస్ట్రీటుగారు సత్యనాథముగారు, ప్రవేశించుచున్నారు.)

మేజి—సత్యనాథముగారూ! మీ వయస్సెంత?

సత్యం—40 సం॥ ములండి.

మేజ—ఇంతేనా మీావయస్సు? చాలా పెద్దవారులా కనపడుచున్నారే?

సత్య—ఇంతేనండి నావయస్సు. మొన్నటి కురువాడ నండి. కొంచెము తేనె తగలడంవల్ల తలవెంట్రుకలు నెరసినవి. కొంచెము బూాలశరీరమగుటవల్ల నేను అల్లా పెద్దవాడిలా కనబడుచున్నాను.

మేజ—అయితే మిమ్మలి నొకసంగ తడుగుతాను చెప్పండి. వెనక చిత్రపురంకేసులో మీా గ మాామొదుట సాక్ష్య మిచ్చినప్పు డనగా నాలుగు సం॥ ముల క్రిందట మీా వయస్సు 40 సం॥ లని చెప్పినారు. ఇప్పుడు నలభైసంవత్సర ముతే చెప్పినారు. ఈలాగు అసందర్భముగా చెప్పినందుకు మీా రేమిసముదాయిషీ చెపుతారు. కోర్టువారితో తబ్దీలుగా మీారు చెప్పినందుకు మిమ్ము అబద్ధపు సాక్ష్య మిచ్చినట్లుగా విచారణ చేయవలె నని యున్నది. అందుకు మీారు కైఫియతు దాఖలు చెయ్యండి.

సత్య—వెనకటి కేసులో నే నాలాగున చెప్పినానండి. ఒక్కమాటు రికార్డుతీసి తనిఖీ చేయించండి.

మేజ—మీాకు సందేహముగా నున్నదా? సరే.

గుమాస్తాగారూ! ఆ రికార్డిల్లా తీసికొనివచ్చి చూపించండి.

(అప్పుడు గుమాస్తా రికార్డు తీసికొనివచ్చి
చూపించుచున్నాడు.)

మేజ——సత్యనాథంగారూ ! ఇదిగో చిత్తగించండి. మీకు చదువు వచ్చునా?

సత్య——సరిలెండి. నాకు చదువు రాకేమి?

మేజ——అలాగైతే చూచుకోండి. మీ రెంతవయస్సు చెప్పినారోను.

సత్య—(చిత్తము 40 సం॥ లనే యున్నది. నే నాలాగే చెప్పియుండవచ్చును.

మేజ——అప్పు డొకలాగు యిప్పు డొకలాగు యెందుకు చెప్పినారు? అందుకు సముజాయిషీ యియ్యండి. అది నిజమా? ఇది నిజమా?

సత్య——చిత్తము. సముజాయిషీ యిస్తూన్నాను. అదీ నిజమే యిదీ నిజమే.

మేజ——(ఆశ్చర్యముతో) యిదియేమి చిత్రమయ్యా! అదీ యిదీకూడ నిజ మేప్రకారముగ అవుతవి?

సత్య——నా సముజాయిషీ చిత్తగించండి.

మేజ——చిత్తగిస్తూనే యున్నాము. తమరు సెలవివ్వండి.

సత్య—నేను యిప్పు డొకమాట అప్పు డొకమాటా చెప్పేవాడిని కాను. ఎప్పుడూకూడా ఒక్కమాటమీదే యుంటాను. అందుచేత నే నెప్పుడూ ఒకమోస్తరుగానే చెప్తున్నాను.

మేజ—(నవ్వి) మీ సమ్మజాయిషీ మిక్కిలి చిత్రము గా నున్నది. ఎప్పుడూకూడా ఒకమాటమీదే యుండడం కోసమై యెప్పుడు నలభై సం॥ ములు వయస్సు చెప్పుచున్నా రా? ఇది మిక్కిలి బాగున్నది.

సత్య—ఒక్కమాటమీ దుండడం ప్రశస్తమైనపని గదాండీ. అందు కే నే నీవ్రతము బూనినాను.

మేజ—సరే. ఇంకొక్క సంగతడుగుతాను చెప్పండి. మీగ్రామములో యేకేసు వచ్చినప్పటికి మీరే సాక్ష్యము వస్తూన్నారేమి?

సత్య—రావడానికి రాకపోవడానికి నాకు శక్యమా నాఅంతట నేను వస్తూన్నానా? కోర్టువారి సమనుమీద వస్తు న్నాను. కోర్టువారి హుకుం శిరసావహించి రాకపోతే నామ రియాద దక్కుతుందా?

మేజ—అయితే మాబలవంతముచేత వస్తూన్నావా? ఊళ్ళోవాళ్ళు మిమ్మలిని సాక్ష్యము వేసికొనబట్టి మేము సమ

ను చేస్తున్నాము. ఊరందరు మిమ్మలినే సాక్ష్యము వేసి కొనడమేమి?

సత్య—దానికి గొప్పకారణ మున్నది. మాయూరం తలోకి నేనే ఘరానామనిషిని. ప్రతీ తగాదాలోను మధ్యవర్తిగా నన్నే పిలుస్తూంటారు. ఏ వివాదమువచ్చినా మా వూళ్ళో నేనే పరిష్కరించవలెను. అందుకుచేత ప్రతీవాళ్ళు నన్నే సాక్ష్యము వేసికొంటారు.

మేజ—(పక్కన నవ్వి) వహవ్వా! మీసము జాయిషీ మిక్కిలి ప్రశస్తముగా నున్నదయ్యా బ్రాహ్మడా. రూపాయో అర్ధో పుచ్చుకొని తప్పుసాక్ష్యము యిచ్చుటకు వచ్చిన మహానుభావుడవు. నీవు మీగ్రామములోని కంతకు ఘరానామనిషివా? చాలా బాగున్నది. నీకు యికమీద కలియుగ హరిశ్చంద్రుడని బిరుదుపెట్టిన బాగుండును.

సత్య—చిత్తము. ఏలినవారెముందర నే నేమి చెప్ప గలను? నాకు సెలవిప్పించండి. నేను వెళ్లుచున్నాను.

(అని నిష్క్రమించును.)

రాజమహేంద్రవరం
జగపతిముద్రాక్షరశాలయందు శ్రీవత్సవాయి రాయజగపతి వర్మగారిచే ముద్రితము.